41572

ప్రబుద్ధాంధ్ర

౧



౭ ౧౫ మార్చి ౧౯౩౬ ౩

వార్షిక సంచికతో చందా ౧-౮-౦

సంపాదకుడు

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్ — చెన్నపురి

ఆంధ్రవచన భారతము

ఆదిసభాపర్వముల సంపుటము	ప్రతి 1-కి రూ. 2	8	కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	ప్రతి 1-కి రూ. 2	8
అరణ్యపర్వము	,, 2	8	శాంతిపర్వము	4	0
విరాటోద్యోగపర్వములు	,, 2	8	అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	4	0
భీష్మద్రోణపర్వములు	,, 4	0			

పూర్తిసెట్టు నొకేమారుకొన్నచో రూ. 20—0—0

అరువది సంవత్సరముల దృగ్గణితపంచాంగము

మదరాసు గవర్నమెంటు నక్షత్రఆఫీసు ప్రథమసహాయ జ్యోతిషసిద్ధాంతి శ్రీమాన్ వీ. రాఘవాచార్యులు వీరి కుమారులు శ్రీ పీ. దొరసామిఅయ్యంగార్లచే గుణింపఁబడిన ప్రభవ మొదలు గడచిన క్షయసంవత్సరము వఱకుఁగల యరువదిసంవత్సరముల పంచాంగములను ఒక్కటేసంపుటముగా ముద్రించి గ్రంథరూపమున చక్కఁగ ప్రచురించినారము. 8

ఇండియన్ పీనల్ కోడ్ :— అను ఇండియాదేశపు శిక్షాస్మృతి 1860-వ సంIIపు 45-వ ఆక్టు. 4

గ్రామమునసపు మణియగారు స్పెషల్ టెస్టువరీక్షాప్రశ్నోత్తరములు :— 1, 2 భాగములు చేరియున్నది. 1

గ్రామోద్యోగస్థుల మాన్యుయల్ :— అనఁగా మునసపు, మణియగారు, కరణముల మాన్యుయల్. 2

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ :— 1898-వ సంIIరపు నెం 5 రు ఆక్టు. 5

మదరాసు హిందూమత ధర్మాదాయముల ఆక్టు :— ఈయది హిందూమతసంబంధముల ధర్మాదాయములు చక్కఁగా పరిపాలింపఁబడవలయుననెడి యుద్దేశముతో మదరాసు శాసననిర్మాణసభవారిచే 1927-వ సంవత్సరమున 2-వ నెంబరు ఆక్టుగా శాసింపఁబడినది. 2

షరా :—ఐదురూపాయలకు మించినధరగల గ్రంథములకు ఆర్డరు యిచ్చువారు సగముపైకము ముందుగా పంపవలెను. పుస్తకములప్యాకెట్లు భారివిఅయితే, పోస్టుపార్సలుద్వారా తెప్పించుకొనుటకంటె రైల్వేపార్సలుగా తెప్పించుకొనిన సాధారణము లాభము కావున సమీపపు రైలుస్టేషను పేరును ఆర్డరున వ్రాయవలెను. అడ్వాన్సు పంపనిచో రైల్వే పార్సలుగా బుక్కులు పంపఁబడవు

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్ చెన్నపురి

బ్రాంచీలు :—రాజమంద్రి, బెజవాడ, విశాఖపట్టణము

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతము



జీవామృతము బలహీనతవలన జనించు రుగ్మతలను ఆటంకపరచి, దేహమునకు సంపూర్ణ ఆరోగ్యమును, రక్తవృద్ధి, నరలముకు పటుత్వము, కండపుష్టిని, భీమబలమును, తేజస్సును, జ్ఞాపకశక్తిని వృద్ధిపరచును.

జీ వా మృ త ము

ఆరోగ్యమును పునఃప్రతిష్ఠింపగల ప్రాణదాత

బాలభాస్కర


బిడ్డల

లివర్ & స్ప్లీన్

వ్యాధులకును, ఇతర వుదరసంబంధమైన వ్యాధులకు సిద్ధౌషధము.

వ్యాధుల వివరములు తెలిపిన మంచి సలహా లొసగబడును.

క్యాటలాగు కోరువారికి ఉచితము.



ఆయుర్వేదాశ్రమము

పోస్టుబాక్సు 287, మదరాసు.

బెజవాడ సరస్వతీ బుక్ డిపోవారి స్వంత ప్రచురణములు

డిటెక్టివు నవలలు

బంగారు బరిణె	I	1	0	0
డిటో	II	1	0	0
సుడిగాలి	I	1	0	0
డిటో	II	1	0	0
శిశుహత్య	I	1	0	0
డిటో	II	1	0	0
డిటో	III	1	0	0
యమదూత		1	0	0
మంత్రపేటిక	I	0	12	0
డిటో	II	0	12	0
రక్తజ్వాల	I	0	12	0
డిటో	II	0	12	0
గజదొంగ		0	12	0
సరళ		0	12	0
నాకపిశాచి		0	12	0
ప్రతాపదౌర్జన్యము		0	12	0
చోరాగ్రేసరచక్రవర్తి		0	12	0
పేటికాంతరశవము	I	0	12	0
డిటో		0	12	0
విషజ్వాల		0	12	0
హత్యావినోదిని		0	12	0
ఇందిర		1	0	0
వాడేవీడు		0	12	0
మాయకలి		0	12	0
మాయాసుందరి		0	12	0

చరిత్రాత్మక నవలలు

వనదుర్గము		1	0	0
తపోవనము		1	0	0
జపమాలిక	I	1	0	0
డిటో	II	1	0	0
తాసీమా		1	0	0
పరాసింగు		1	0	0
కిశోర		1	0	0
కాళిదాసభవభూతులు		1	0	0

వివిధరకములు

మహాపతివ్రతలకథలు		0	8	0
అదృష్టదీపిక		0	12	0
జ్యోతిషఫలప్రదర్శని		0	12	0
దస్తావేజుమతలబు		0	8	0
దండకరత్నములు		0	6	0
పన్నెండురాజుల కథలు		0	12	0
హిందూస్తానీ తెలుగుబోధిని		0	6	0
హిందీబాలశిక్ష		0	3	0
ఘాలి సుబ్బారావు పాటలు	I	0	12	0
డిటో	II	0	12	0
వేడుకపెండ్లిపాటలు		0	8	0
మహిళామనోరంజని పాటలు		0	5	0

వైద్యగ్రంథములు

గృహవైద్యచికిత్సారత్నము		1	0'	0
డిటో	II	1	0	0
ఆయుర్వేదవైద్యసారము		1	0	0
పశువైద్యము		0	6	0
గోసాయిచిట్కాలు		0	8	0
వస్తుగుణప్రదీపిక		4	0	0
మనయింటివైద్యుడు		0	6	0

ప్రబంధములు

భాగవతరత్నములు		1	0	0
వేమనరత్నములు		0	12	0

మా వద్ద అనేకరకములు గలవు. కోరినవారికి నూరుపేజీల కేటలాగు ఉచితముగా పంపబడును.

వలయువారు:— కురుకూరి సుబ్బారావు, ప్రొప్రయిటరు, సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

వసంతకుసుమాకరము

మధుమేహము, బహుమూత్రము, రాచపుండ్లు, శుక్రక్షయము, శుక్రనష్టము, బలహీనత, చిరకాలపు తెల్లసెగ, సుఖవ్యాధులు జీర్ణించుటచే కలుగు సకలమూత్రరోగములకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము. తులము రు 20–0–0.

సిద్ధమకరధ్వజము

ఇందు బంగారు కలదు. పూర్తి గ్యారంటీ యివ్వబడును.

నాగ్రప్రసిద్ధముగు బలవర్ధకౌషధము. రక్తక్షీణము, వీర్యదోషము, నపుంసకత్వము, క్షయ, శ్వాసకాసలు, నరముల బలహీనత, కుసుమరోగములు, మొదలగువానికి దివ్యౌషధము.

తులము 24–0–0. 60 మాత్రలు రు 10–0–0

ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము

చ్యవనప్రాశము

క్షయరోగులకు అమృతోపమానములగు దివ్యౌషధములు

చిరకాలము క్షయవ్యాధిచే పీడింపబడుచు శల్యావశిష్టముగ నుండువారలకు నూతనయౌవనమును ఆరోగ్యమును కలిగించును. క్షయ శ్వాసకాసలు ఉబ్బసము కఫముతో కలసి రక్తముపడుట, రక్తహీనత, శరీరకృశత్వము, హృదయదౌర్బల్యము దీర్ఘకాలమునుండి బాధించు మొండిదగ్గులు మొదలగునవి జయించును. బలము, కాంతి శుక్రమును వృద్ధిచేయును.

రెండు ఔషధములు కలిపి సేవించవలెను.

నెలకు రు 13–12–0.

స్వర్ణక్రవ్యాదరసము

చిరకాలాజీర్ణములకు మంచిది. కడుపుబ్బరము, శూలగుల్మము, యకృత్ ప్లీహ వృద్ధులు మొదలగునవి జయించును. బలవర్ధకము తులం రు 4–0–0.

చిరునామా :—వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము, హెడ్డాఫీసు:—చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచీలు :—1. కాకినాడ, 2. రాజమండ్రి, 3. పెద్దాపురం, 4. అనకాపల్లి, 5. విశాఖపట్టణం, 6. ఏలూరు, 7. అమలాపురం, 8. తుని, 9. రామచంద్రపురం.

☞ ఏలూరు బ్రాంచిలో చికిత్సకులు

వైద్యవిద్వాన్ కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు.

అభ్రకభస్మము

శ్వాసకాసలు, క్షయ, పాండురోగము, శుక్రదోషము లను నిర్మూలించును. తులం 4 0 0

మండూరభస్మము

శోఫ, పాండు, కామిల, శూల మొదలగు వానిని పోగొట్టును. మంచి రక్తము కలిగించును. తులం 4 0 0

క్రమవృద్ధి మహాలక్ష్మీవిలాసరసము

హృదయమునకు బలమునిచ్చు రసాయనము శుక్రమేహము, దగ్గు, క్షయ, పాండువు, కామిలా తగ్గించును. తు 8 0 0

కాంతవల్లభరసం

శోఫ, శ్వాస, కాస, క్షయ, పాండు, కామిల పురాణజ్వరములను, ఉదరములను. తు 4 0 0

త్రైలోక్య చింతామణి

సన్నిపాతజ్వరము, ఊర్ధ్వశ్వాస, అంత్యావస్థయందు శ్లేష్మమును తగ్గించు దివ్యౌషధము. తు 20 0 0

సర్వజ్వరహరసిందూరము

నూతనకాలజ్వరములు, ప్రకోపించిన శ్లేష్మజ్వరములు, విషమజ్వరములకు. తు 5 0 0

పూర్ణచంద్రోదయము

మేహవ్యాధులు, నరముల నిస్సత్తువ, శుక్రమేహము పోగొట్టి పుంస్త్వము నిలుపును. తు 10 0 0

సిద్ధమకరధ్వజము

ప్రమేహమును బోగొట్టి శుక్రమును వృద్ధిజేసి ఆయువును పెంపొందించు రసాయనౌషధము. తు 40 0 0

మహారాజమృగాంకరసము

క్షయ, శ్వాసకాసలు, అగ్నిమాంద్యమునుపోగొట్టును. 6 0 0

రజతచంద్రోదయము

శుక్రనష్టము, కుసుమవ్యాధులు, బలహీనత జీర్ణజ్వరములకు. తు 4 0 0

మహాలక్ష్మీవిలాసరసము

క్షయ, పాండు, కామిల, హృద్రోగము, ప్రదరరోగములు, శుక్రదోషములకు. తు 10 0 0

వ్యాధిహరణరసాయనము

ఉపదంశ (కొరుకువ్యాధి) మూత్రవాహ్యలు సవాయి. 4 0 0

వైద్యవిద్వాన్, చిట్టి నారాయణమూర్తిగారు,

శ్రీకృష్ణాయుర్వేదాశ్రమం

తణుకు, పశ్చిమగోదావరిజిల్లా

Sparkling & Refreshing Beverage

Stimulating & Invigorating Tonic

Always Drink

VIMTO

Nature's best

fruit tonic drink

that keeps you fit and cheerful throughout the year

Sole bottlers for Vizag. Dt :—

THE CRYSTAL ÆRATED WATERS,

Manufacturers of high-class mineral waters and ærated waters specialists.

VIZAGAPATAM

కేసరి రత్నత్రయము

లోధ్ర

గర్భాశయరోగ నివారిణి

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాలబహిష్టు, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతాన హీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికా వాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్లు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మవ్యాధులను కుదుర్చును.

వెల 12 డో॥ రు 3; 6 డో॥ రు 1-10-0

అమృత

రక్తశుద్ధి ద్రావకము

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, పాండురోగము, మేహవ్రణములు, ఋతుసంకటములు, నిస్సత్తువ, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.

వెల 12 డో॥ రు 3; 6 డో॥ రు 1-10-0

అర్క

సర్వజ్వర నివారిణి

వాత, పిత్త, కఫ, విషమ, శీత, సన్నిపాత, ఆగంతుకాది సమస్త జ్వరములను నివర్తించును.

వెల 6 డో॥ 2-8-0; 3 డో॥ 1-8-0
1 డో॥ 0-8-0

కేసరి కుటీరం

ఎగ్మూరు :: మద్రాసు

తెనుగు జిల్లాలకు సోల్ ఏజంట్లు :—

మెసర్సు సీతారాం జనరల్ స్టోర

మెయిన్ రోడ్డు, బెజవాడ

వార్షిక సంచిక

ప్రబుద్ధాంధ్ర పత్రికకు వార్షిక సంచిక ప్రకటించ తలిచాము. అది జులైలో వెలువడుతుంది. అందులో ఆంధ్రదేశానికీ, ఆంధ్రజాతికీ సంబంధించిన ముఖ్యవివరాలు పూర్తిగా ఉంటాయి. పైగా చిన్నకథలూ, శాస్త్రీయవిషయాలూ, సాంఘికచర్చలూ, సారస్వతవిమర్శనములూ—ఇలాంటివి ఎన్నో ఉంటాయి. చిత్రపటములతో సంచిక చాలా రమ్యంగా ఉంటుంది. చందాదారుల కది ఎనిమి దణాలకు ఇస్తాము. పోస్టేజి మేమే భరిస్తాము. పిరాళా లిచ్చినవారు దీనికోసం మళ్లీ యేమీ యివ్వనక్కరలేదు. కొద్ది ప్రతులే ముద్రిస్తున్నాము.

కలాభివర్ధనీ పరిషత్తు

ఇన్నీస్ పేట,-రాజమండ్రి

అత్యద్భుత శాస్త్రప్రయుక్త సంతాననిరోధక దివ్యౌషధములు

గర్భనిగ్రవటి (రిజష్టర్డు)

ఒక సంవత్సరమునరకు మాత్రమే గర్భము రాకుండచేయును. 12 మాత్రల సీసా

వెల రు 2—0—0



గర్భనివారిణి (రిజష్టర్డు)

శాశ్వతముగాగర్భమురాదు. 15 మాత్రల సీసాయున్న 8 ఔన్సులమందును కలిసి

వెల రు 5—0—0

కొంతకాలమువరకు గర్భము ధరింపకుండ యుండవలెనను కోరిక గలదా? లేక శాశ్వతముగా గర్భధారణ ములేక యుండు కోరిక గలదా?

ఎటులైనను, మావద్ద మంచి నమ్మకమైన మందులు గలవు. ఇవి శాస్త్రప్రయుక్తముగ తయారుచేయ బడినవి. ఏమాత్రము అపాయములేదు. అమోఘముగా పనిచేయును. పెక్కుమంది వైద్యులు ఆమోదించి యున్నారు.

అభిప్రాయములు.

(1) డా. ఏ. చటర్జి, L. M. S. :—గర్భనిగ్రవటి, గర్భనివారిణి, సంతాననిరోధమునకు నమ్మకముగల అమోఘములగు ఔషధ ములు * * ఇవి నిరపాయకరములు. కావున నేను వీనిని సిఫారసు చేయుచున్నాను.

(2) సి. మహాదేవమొదలియారు, పెనేటుహౌసు మదరాసు :—ఏడేండ్లక్రిందట గర్భనివారిణిని నాభార్య సేవించినది. ఆమె గంటము గడచినది. దీనిని పలువురు బంధువులకు మిత్రులకు సిఫారసు చేసితిని. వారంతరును దీనిని వాడి యద్భుతశక్తిని వేనోళ్ల కొనియాడిరి.

ఆయుర్వేదభూషణ, పండిట్ కే. సుబ్రహ్మణ్యశాస్త్రి, ఏ. కే. ఏ. సి., 18 కిలవచెట్టివీధి, చింతాద్రిపేట, మదరాసు

సంవత్సరాది విడుదల. చిరకాలమునుండి వేచియున్న చిత్రరాజము

లక్ష్మీ ఫిలింసువారి

ద్రౌపది

20-3-1936 శ్రీ మారుతీ సినిమా, బెజవాడ.

24-3-1936 (సంవత్సరాది) నెల్లూరు, ఏలూరు, గుంటూరు, సికిందరాబాద్.

మార్చి మాసాంతములోగా బెంగుళూరు, మద్రాస్, మొదలగు పట్టణములయందును ప్రదర్శింపబడనున్నది.

ఖండ ఖండాంతరములయందు భారతీయ నాట్యాభినయనృత్యములు చాటిన శ్రీ రాగిణీదేవి, గోపీనాథుల భరత నాట్యము నయనానందకరముగ తిలకింపుడు.

రాజసూయ యాగము సందడి నాగస్వరకచ్చేరీలు, నాట్యములు, మనసు మురపించు నయనభాదృశ్యములు, కర్ణ రసాయనములగు గానములు, హృదయ రంజకములగు అభినయములు గాంచి ధన్యులుగండు.

ఆంధ్రదేశమునందు ఆబాలగోపాలమున కెరుక యగు సుప్రసిద్ధ నటనటీ వర్గమంతయు పాల్గొనుచున్న ప్రథమ చిత్రము.

శ్రీయుత టి. రాఘవాచార్యులు, మాధవపెద్ది, వైతాగోపాలం, డాక్టరు శివరామకృష్ణరావు, పారుపల్లి, బందా కనకలింగేశ్వరరావు, వి.వి. సుబ్బారావు, దాస్, చౌదరి, మిస్. సురభి కమలాబాయి, మిస్, లీలాబాయి. మిస్. శ్రీహరి, శ్రీమతి కల్యాణిదేవిగారు మొదలగువారు నటించిన సాటిలేని చలనచిత్రము.

దుర్యోధనుని ఈర్ష్య, ధర్మజుని శాంతము, శిశుపాలుని క్రోధము శకుని తంత్రము ద్రౌపది పాతివ్రత్య ప్రభావము గాంచి పరవశముగాంచుడు.	విఖ్యాతమగు మైలవరం పాటలు, పీరా సాహెబుగారి నాగస్వరము వీనులారా వినుడు.

For Booking Apply to:-

Lakshmi Films Ltd.,

3-7, Tata Muthiappan Street, G. T., MADRAS.

Telegrams :—LUCKYFILMS, MADRAS



సంపుటము ౭ రాజమహేంద్రవరము ౧౫ మార్చి ౧౯౩౬ 3 వ సంచిక

నిగళబంధనం

సుబ్రహ్మణ్యశాస్త్రి—సంపాదకుడు

ఫిబ్రవరి సంచిక తరువాయి

అయిదో రంగం.

(విరూపాక్షరాయని ఇల్లు. మేడముందున్న తోటలో అతనూ అచ్యుతరాయడూ పచారుచేస్తూ వుంటారు.

విరూపాక్షరాయడు—మొత్తంమీద రాజకార్యాలు తిమ్మరుసయ్యంగారు చక్కబెడుతూ వుంటారు. ఎప్పటిలాగే నగరం గోవిందరాజయ్యంగారి చేతిలోనూ, సైన్యం నాదిండ్ల అప్పన్నయ్యంగారి చేతికిందా వుంటాయి. అందరిమీదా దొడ్డమ్మగారి పర్యవేక్షణం వుంటుంది.

అచ్యుతరాయడు—ఇంకో సెల విప్పించండి.

విరూపాక్షరాయడు—విషయం అంతా టూకీగా మనవి చేసుకున్నాను కాదూ? ఇంకేమి వుందీ?

అచ్యుతరాయడు—వదినగారు—(అర్థోక్తి)

విరూపాక్షరాయడు—వారు రంగంలో లేరు. నేను మాటవరసకేమన్నా అన్నాను.

అచ్యుతరాయడు—వారి తండ్రిగారు, అన్నలు—(అర్థోక్తి)

విరూపాక్షరాయడు—దొడ్డమ్మగారికీ వారికీ అంతఃకలహం లేదు.

అచ్యుతరాయడు—మరి సరే!

విరూపాక్షరాయడు—ఈరోజులు వెళ్లిపోయిన వెంటనే పట్టాభిషేకం అయిపోతుంది. అది కళ్లతో చూసి వెంటనే నేను నా దేశానికి వెళ్లిపోతాను.

అచ్యుతరాయడు—అదేమిటి? కొత్తసంగతి సెల విప్పుస్తున్నారు.

విరూపాక్షరాయడు—నిజమే. ఇది కొత్త సంగతే.

అచ్యుతరాయడు—ఆశ్చర్యం కలుగుతూ ఉంది.

విరూపాక్షరాయడు—నాకూ అలాగే ఉంది. నేనెప్పుడూ అనుకోనిదీ ఇది.

అచ్యుతరాయడు—కారణాలు అడగవచ్చునా?

విరూపాక్షరాయడు—అన్నగారు దివ్యస్వర్గస్థులు కావడమే. వీరనరసింహరాయలవారు నేనంటే ప్రాణాలిచ్చేవారు. కొత్త ప్రభువు లేవరైనా, మళ్లీ నాకలాంటి మనువు దొరుకుతుందా? మొన్నటిదాకా విజయనగరసామ్రాజ్యం నాసొంతంలాగ చెలామణీ అయినాను. ఇప్పుడు రాజబంధువులలో ఒకణ్ణి. అంతేనా!

అచ్యుతరాయడు—అయినా ఇక్కడే ఉండే తమ మండలం పాలించుకోవచ్చు కాదూ!

విరూపాక్షరాయడు—బాగా ఆలోచిస్తే తమకే విశదం అవుతుంది. ఏమి టంటే? ఇల్లు కదలకుండా సొంత పనులే చూసుకుంటూ ఉండినా ప్రతీదినమూ ప్రభుదర్శనం చేసుకుంటూనే ఉండాలి కదా! కబురు వచ్చినప్పుడల్లా దర్శనానికి వెడుతూనే ఉండాలి కదా?

అచ్యుతరాయడు—అది నిజమే.

విరూపాక్షరాయడు—ప్రభువు ఎదట మునుపు మిత్రుడులాగ మసిలేవాణ్ణి. ఇప్పుడు భృత్యుడులాగ—(అర్థోక్తి)

అచ్యుతరాయడు—విడమరిగా సెల విస్తున్నారు తమరు. అందరి మీదా పర్యవేక్షణం చేస్తూ దొడ్డమ్మగారు ఉండగా—(అర్థోక్తి)

విరూపాక్షరాయుడు— పెద్దన్నయ్యగారు కాలంచేశారు. వెంటనే నా కేమిటో దిగులుపట్టుకుంది. పదవి పోయినట్టూ, కొత్త ప్రపంచంలో పడ్డట్టూ కనపడింది. ఆ వెంటనే నాకీ సంకల్పం కలిగింది. ఇప్పుడు, ఇంకా యొప్పుడెప్పుడనే స్థితిలో ఉన్నాను. ఇంకా ఎనిమిది రోజులకు గాని పట్టాభిషేకం కాదు. అంతకాలం యెలాగ గడపగలనో యేమీ తోచడం లేదు.

అచ్యుతరాయుడు—(చకితు డైనట్లు ఊరుకుని ఉంటాడు)

విరూపాక్షరాయుడు—ప్రారంభంలో అక్కడ కొత్తగానే ఉండవచ్చు. అయితే, నువ్వు లమ్మిన యీవూళ్లో కట్టె లమ్మడం కంటే అక్కడి అకొత్తే నయం. ఇక్కడ ఉంటే పరాధీనతా, అక్కడ ఉంటే స్వాధీనతానూ. అంటే, విజయనగర ప్రభువులకు మండలేశ్వరుడుగా ఉండినా, అక్కడ మట్టుకు స్వేచ్ఛ అనుభవించవచ్చు.

అచ్యుతరాయుడు—దొడ్డమ్మగారు తమర్ని విడిచిపెడతారా?

విరూపాక్షరాయుడు—మొదట లాభం లేనట్లే కనపడింది; కాని చివరికి తప్పనిసరి అయితే ఆలోచిద్దాం అన్నారు. నేను వెళ్లిపోడానికి ఒప్పుకుంటారనే నాకు ధైర్యం ఉంది.

అచ్యుతరాయుడు—తమరు వెళ్లవద్దు. దొడ్డమ్మగారు నా కెలాంటి పని చెప్పినా నేను ఒంటిగాణ్ణయిపోతాను. తమ రుంటే నేను అనేక సంగతులు నేర్చుకోవచ్చు. తమరు నన్ను దిద్దుతా రని ఆశించి వున్నాను.

విరూపాక్షరాయుడు—తమర్ని నేను దిద్దడమా! ఎంత మాట సెల విచ్చారూ? తిమ్మరుసయ్యంగారి వంటి మంత్రి లేకపోయినా, దొడ్డమ్మగారి వంటి సలహాదారులు లేకపోయినా, విశాల మైన యీ విజయనగర సామ్రాజ్యం తమరు విలాసగా పాలించగలరు. తమ ప్రజ్ఞ నాకు తెలుసు. దొడ్డమ్మగారు తమమీద చాలా ఆశ పెట్టుకొని ఉన్నారు. తిమ్మరుసయ్యంగారిని దండనాథుడుగానే ఉంచడమా, మహామంత్రిగా ఏర్పరడమా అనే విషయం ఇంకా తేలలేదు: కాని ఆరాండింటా ఒకటి తమరు స్వాధీనపరుస్తా రని నేను దృఢంగా చెప్పగలను.

అచ్యుతరాయుడు—ఈ ఆలోచన యెవరిదీ?

విరూపాక్షరాయుడు—"పోయినవారు పోయినా, కుటుంబం విడిపోడానికి వల్లకాదు" అని చెబుతూ, వదినగారు, ఈ విషయం బాగా ఆలోచించవలసి ఉంటుం దని చాలా గట్టిగా విన్నవించినారు. అనూచానం దొడ్డమ్మగారికి నచ్చింది. తిమ్మరుసయ్యంగారికి దండనాథుడుగా ఉండడానికే అభిప్రాయం ఉన్నట్టు తోస్తుంది.

అచ్యుతరాయుడు—అంటే?

విరూపాక్షరాయుడు—మంత్రాంగం తమ స్వాధీనంలో ఉంటుంది.

(అచ్యుతరాయుని ముఖం వికసిస్తుంది. ముఖం పక్కకి తిప్పుకుని తీక్ష్ణంగా చూస్తూ ఒక్క క్షణం ఆలోచించి, కనపడీకనపడనట్టు తల ఊపుతాడు. అదికని పెట్టి విరూపాక్షరాయుడు పెదవులు బిగించి కనుబొమ లెగరవేస్తాడు.)

అచ్యుతరాయుడు—అయితే, తమరు తప్పకుండా యిక్కడే ఉండాలి. తమరు దొడ్డమ్మగారి చెల్లెలి కుమాళ్లు. నాకు బాగా సన్నిహితులు. ఇదివరలో మనకు గల పరిచయం, యీ పది హేను రోజుల్లోనూ దృఢతరస్నేహంగా, మార్పు చెందింది. పైగా, దొడ్డమ్మగారు మాఅమ్మగారిని సొంత చెల్లెలుగా చూసుకుంటున్నారు. అంచేత నేను తమర్ని విడిచి ఉండలేను.

విరూపాక్షరాయుడు—దొడ్డమ్మగారి హృదయం కేవలమూ స్నేహమయం. దురదృష్టవశాన చిన్నదొడ్డమ్మగారికీ ఆమెకూ సరిపడలేదు కాని—(అర్ధోక్తి)

అచ్యుతరాయుడు—చిన్నదొడ్డమ్మగారు, మొదట్నుంచీ దొడ్డమ్మగారికీ, మాఅమ్మగారికీ కూడా ఎడంగానే ఉంటూ వచ్చారు. నాయనగారు సమర్థులూ చతురులూ కనక సరిపోయింది. కాని, లేకపోతే గృహచ్ఛిద్రా లేర్పడి సామ్రాజ్యసంపాదనకు అవకాశాలు లేకపోవును.

విరూపాక్షరాయుడు—కాని కృష్ణరాయలవారు చనిపోవడం సామ్రాజ్యానికి చాలా నష్టం. అంటే తమరు సామాన్యులని కాదు సుమండీ.

అచ్యుతరాయుడు—అనేక యుద్ధాలలో, నేను, చిన్నన్నయ్యగారికి అనేకసందిగ్ధతలను తప్పించాను.

విరూపాక్షరాయుడు—నే నెరుగనూ! అంచేతే వదినగారూ, దొడ్డమ్మగారూ తమమీద చాలా ఆశపెట్టుకుని ఉన్నారు; కాని కృష్ణరాయలవారు లేని లోపం సాధారణ మైనది కాదు. చిన్నయ్యగారు ఎంచేత అలాంటి ఆజ్ఞ యిచ్చారో, దానికి మూలం కలిగించినవా రెవరో, ప్రతీదానికీ మంచిచెడ్డలూ, సాధ్యాసాధ్యాలూ, సాధకబాధకాలూ, బాగా విచారణ చేసే తిమ్మరుసయ్యంగారు మారుమాట చెప్పకుండా ఆపని వెంటనే యెంచేత నెరవేర్పించివేశారో నాకేమీ బోధకాలేదు: కాని చాలా పొరపాటు జరిగిపోయింది.

అచ్యుతరాయుడు—నా సందేహించవలసినదే: కాని పెద్దన్నయ్యగారు ఆధారా లేమీ లేకుండా అలాగ అనుమానపడ్డా రంటారా తమరు? తిమ్మరుసయ్యంగారు మారు చెప్పకపోవడమే నా తమ కనుమానం కలిగించడం లేదూ?

విరూపాక్షరాయుడు—అంతా బ్రహ్మాండంగా ఉన్నది. నేనేమీ చెప్పలేకుండా ఉన్నాను. పెద్దన్నయ్యగారు అలాంటి ఆజ్ఞ యివ్వడం దొడ్డమ్మగారికి మొదట్లో తెలియలేదు. తరవాత తెలిశాటప్పటికి అంతా అయిపోయింది.

అచ్యుతరాయుడు—అలాగా?

విరూపాక్షరాయడు—తెలిసిన తరవాత వారు చాలా విచారించారు. ఇక వదినగారి విచారం చెప్పడానికే శక్యం కాదు.

అచ్యుతరాయడు—చిన్న దొడ్డమ్మగారికి అనుమానం—(అర్థోక్తి)

విరూపాక్షరాయడు—అవునవును. విన్నాను.; కాని రామ రామా! అది వట్టి నీలాపనింద తప్ప మరేమీ కాదు. ఆపాసం కించిత్తూ కూడా దొడ్డమ్మగారికి అంటదు. నేనిది చాలా గట్టిగా వాదించగలను. అది అలా జరిగిపోయినందుకు వారు చాలా దుఃఖిస్తూన్నారు. ఒక విధాన కాదు. సాయం పోవడం. నీలాపనింద రావడం—(అర్థోక్తి)

అచ్యుతరాయడు—కావచ్చు.

విరూపాక్షరాయడు—తమరు సంగతి కనిపెట్టే ఉంటారు. సంగ్రహాణంలో దొడ్డమ్మగారిని చెప్పి యితర్లని పేర్కోవాలి. ఇప్పుడు కృష్ణరాయలవారే ఉంటే పిల్లవాడి పేరుమీదుగా తమ సద్దరూ సామ్రాజ్యపరిపాలన సాగిస్తూ వుందురనీ, తాము రామా, కృష్ణా అనుకుంటూ నిశ్చింతగా కాలం వెళ్ళబుచ్చడానికి వీలుగా ఉండేదనీ దొడ్డమ్మగారనుకుంటున్నారు; కాని దైవసంకల్పం వేరుగా ఉన్నది.

అచ్యుతరాయడు—అయితే పెద్దన్నయ్యగారి సంకల్పం దొడ్డమ్మగారికి మొదటే తెలిసి ఉంటే అది జరిగి ఉండకపోవు నన్నమాట.

విరూపాక్షరాయడు—ఇంకా సందేహమా! అసలు, అన్నగారికేనా యీసంకల్పం స్వయంభువుకాదు. ఎవరో బోధించి మనస్సు పాడుచేసేశారు.

అచ్యుతరాయడు—తమ ఉద్దేశం—(నసుకుతాడు)

విరూపాక్షరాయడు—తెలవడం అంటూ వస్తే తమకు తెలవాలి.

అచ్యుతరాయడు—నాకు కూడా ఏమీ తెలవదు. నాకింతవరకూ రాజకార్యాలంటే శ్రద్ధ కలగనే లేదు. దినాని కొక్కమాటు అన్నయ్యగారి దర్శనం చేసుకోవడం. తరవాత స్నేహితులతో విహారాలు.

విరూపాక్షరాయడు— అవును. రాజకార్యాలలో ప్రవేశిస్తే యిక నిద్రాహారాలకు కూడా తెరపి ఉండదు. అవి మీద పడేదాకానే రాజపుత్రులకు సుఖం.

అచ్యుతరాయడు—అన్నయ్యగారు బతికివుంటే ఇప్పుడేనా—(అర్థోక్తి)

విరూపాక్షరాయడు—నిశ్చయం. ఇప్పుడైనా తమకు బెంగ అక్కర్లేదు. తమకు ఉక్కిరిబిక్కిరి కాకుండా, కార్యభారం తమ మీద క్రమాంతరాలలో మోపవలసిం దని నేను దొడ్డమ్మగారితో మనవిచేస్తాను లెండి.

అచ్యుతరాయడు—అక్కర్లే దక్కర్లేదు. వారితో తమ రలా మనవిచెయ్యనేవద్దు. పెద్దన్నయ్యగారు పోవడం తోటే నాకు అటల మీది దృష్టి పోయింది. బావయ్యగారూ, వారి తరవాత పెద్దన్నయ్యగారూ స్తవనీయంగా రాజ్యపాలనం చేశారు. వారి అకీర్తికి నేను భంగం కలగనివ్వను.

విరూపాక్షరాయడు—తమ గంత పనీ చెయ్యగలరు. తిమ్మరుసయ్యంగారు కూడా దొడ్డమ్మగారితో తమ విషయం చాలా దూరం మనవిచేసినట్టు తెలిసింది.

అచ్యుతరాయడు—వారు తప్పకుండా మనవిచేస్తారు. నేనంటే వారికి చాలా ప్రేమ ఉన్నది. తమ తమ్ముడైన గోవిందరాజయ్యంగారితో సమంగా చూస్తున్నారు వారు నన్ను. నాశక్తి వారికి బాగా తెలుసు.

విరూపాక్షరాయడు—శక్తి ఉండడమే వస్తే అది అడగివుంటుందా? నరసరాయలవారి అంశ తమలో తక్కువగా లేదు.

అచ్యుతరాయడు—నేను దాన్ని బాగా చూపిస్తాను. నాసంగతి దొడ్డమ్మగారికి బాగా మనవిచెయ్యాలి తమరు.

విరూపాక్షరాయడు—అది తమరు సెల విప్పించాలా! అవశ్యమూనూ.

అచ్యుతరాయడు—నా కిప్పటికి సెలవు దయచెయ్యండి. మళ్లీ యింకోమాటు కలుసుకుందాం.

విరూపాక్షరాయడు—చిత్తం.

అచ్యుతరాయడు—సెలవు.

విరూపాక్షరాయడు—సెలవు.

(విరూపాక్షరాయడు అక్కడే ఉండిపోతాడు. అచ్యుతరాయడు అవతలికి వెళ్లి గుర్రం యెక్కి పోతాడు.)

విరూపాక్షరాయడు—అబ్బో! పెద్దయెత్తులే, పెద్దపంపెలకు ఎసరుపెట్టే రకమే. (తలపంకించి) ఓహో! (అచ్యుతరాయడు వెళ్లిన వైపు చూస్తూ) పెంకితనం చూపించావంటే నువ్వుకూడా నిక్కవు. జాగ్రత్త.

లోపలకు వెళ్లిపోతాడు.

ఆరో రంగం

(తిమ్మరుసయ్యంగారి భవనం. ఒక గదిలో నిలువుటద్దంయెదట నుంచుని తిమ్మరుసు కూతురు తిరుమలమ్మ మెడలో ఉన్న పూలదండ సవరించుకుంటూ వుంటుంది. దాసి తాంబూలపు పళ్లెం తెచ్చి ఒక పక్కని నుంచుంటుంది)

తిరుమలమ్మ—ఏమే?

దాసి—బావయ్యగారు వచ్చారు అమ్మా!

తిరుమలమ్మ—అబల్లమీద ఉంచు పళ్లెం.

(అప్పుడు నాదింద్ల అప్పన్న వస్తాడు.)

తిరుమలమ్మ—ఓహో! సర్వసేనాధిపతులు సనిమీద వచ్చినట్టున్నారు.

అప్పన్న—అవును. సర్వసేనాధిపతిగారు చిన్న అమాత్యురాలుగారి దర్శనం చేసుకోడానికి వచ్చారు.

తిరుమలమ్మ—అయితే సెలవు పొందకుండా వచ్చారేం?

అప్పన్న—నారాక తెలిసే వచ్చానే?

తిరుమలమ్మ—తెలియబరిచినంత మాత్రాన సెలవు పొందినట్లేనా?

అప్పన్న—అవునవును. నాది తప్పే, క్షమించాలి.

తిరుమలమ్మ—బాగానే ఉన్నది; కాని సర్వసేనాధిపతి అంతవారు చేసిన తప్పులకు సులభంగా మన్నన దొరకదు, తమకు వగకం విధించాను. మళ్లీ నేను సెల విచ్చేదాకా తమ రిక్కడనుంచి కదలడానికి వల్లకాదు. తమరు పెద్ద ఫాయాలోవారు కనక రాచశైదు. ఆకుర్చీలో దయచెయ్యండి.

అప్పన్న—తమ సెలవుప్రకారం మసులుకుంటాను. (కుర్చీమీద కూచుని) పెంకితనం చేస్తే శిక్ష యింకా పెరిగిపోవచ్చు.

తిరుమలమ్మ—అదీ బుద్ధిమంతుల లక్షణం.
(ఇలా అంటూ అతని దగ్గిరికి ఒక కుర్చీ లాక్కుని కూచుని) కబుర్లు చెప్పండీ.

అప్పన్న—కబుర్లా? నాస్థితి యిప్పుడు అడకత్తెరలో వక్కలాగుంది.

తిరుమలమ్మ—ఏమీ?

అప్పన్న—మూడువేల సైన్యం సిద్ధంగా ఉంచమని మీ బాబయ్య చీటి పంపారు. అయిదువేల సైన్యం రెండు గడియలలో కావలసివస్తుం దని మీఅమ్మ కబురు చేశారు.

తిరుమలమ్మ—అయితే?

అప్పన్న—నే నిప్పు డేమిటీ చెయ్యడం? ఇద్దరికీ సైన్యం పంపితే ఒకర్ని ఒకరు—(అర్థోక్తి)

తిరుమలమ్మ—మాఅమ్మగారికీ, మాబాబయ్యగారికీ కజ్జా పెంచడానికా మీ ఉద్యోగం?

అప్పన్న—అలాగే వచ్చింది—పోనీ, యిద్దరి ఆజ్ఞాకూడా తిరస్కరిస్తే?

తిరుమలమ్మ—అదెలా వీలవుతుందీ?

అప్పన్న—మరేం చెయ్యనూ?

తిరుమలమ్మ—మా అమ్మగారూ, మాబాబయ్యగారూ కూడా మీకు సమానమే కదా?

అప్పన్న—అవును. సమానమే.

తిరుమలమ్మ—అయితే, ఇక మీకు చిక్కనగా ఎమిటీ?

అప్పన్న—కాకేమీ?

తిరుమలమ్మ—ఏమీ చిక్కు లేదు.

అప్పన్న—ఎలాగా?

తిరుమలమ్మ—ఇద్దరికీ సైన్యం పంపితే ఒకర్ని ఒకరు నరుక్కుంటారు.

అప్పన్న—నేను చెప్పే దదే.

తిరుమలమ్మ—కనక మాఅమ్మగారు కావా లన్న దానిలో మా బాబయ్యగారు కావా లన్నది తీసివెయ్యండి.

అప్పన్న—తీసివేసి?

తిరుమలమ్మ—శేషం మా అమ్మగారికి పంపండి.

అప్పన్న—శాస్త్రం చెప్పినట్టుంది. ఇది అంతకంటే అపాయకరం.

తిరుమలమ్మ—మరి యీమాత్రం చిక్కు వదలించుకో లేనివారు తగుదు నమ్మా అంటూ ఉద్యోగాని కెలా సిద్ధపడ్డారూ?

అప్పన్న—(మొగం పక్కకి తిప్పుకుంటాడు)

తిరుమలమ్మ—అధికారం అంటే ఆట లనుకున్నారా?

అప్పన్న—(ఇంకా అలాగే ఉంటాడు)

తిరుమలమ్మ—డబ్బంటే ఆశ పుట్టిందా?

అప్పన్న—(ఇంకా అలాగే ఉంటాడు)

తిరుమలమ్మ—అడిగినదానికి బదులు చెప్పకపోతే అదో తప్పు అవుతుంది. తెలుసా?

అప్పన్న—(ఇంకా అలాగే ఉంటాడు)

తిరుమలమ్మ—ఒక్క గడియ మీకు వ్యవధి ఇచ్చాను. ఆలోచించుకోండి. (ఎదటచూసి) నిమిషంలో వస్తా నుండండేం. (లేచి వెడుతుంది)

అప్పన్న—మహామంత్రి కూతురు. యుక్తులకు లోటా? పురుషుడైతే సామ్రాజ్యాలు నిర్మించగల జాతకం.

తిరుమలమ్మ—(లోపలకు వచ్చి) మానీలం వదిన వచ్చిందండీ.

అప్పన్న—ఆలోచనకోసం. కదూ? మాట్లాడుకోండి నేను వెళ్లిపోతాను.

తిరుమలమ్మ—మేమే అవతలికి వెడతాం, మీరిక్కడే కూచోండి.

అప్పన్న—వద్దువద్దు. మీరే యిక్కడ మాట్లాడుకోండి. (లేస్తాడు)

తిరుమలమ్మ—వల్లకాదు. మీకు వరకం, తెలుసా?

అప్పన్న—క్షమించండి. (కూచుంటాడు)

తిరుమలమ్మ—(ఎదట చూసి) రావచ్చు వదినా!

(అపుడు నీలమ్మ పురుషవేషంతో వస్తుంది)

నీలమ్మ—అన్నయ్యగారు మమ్మల్నొక కంటితో చూస్తూ ఉండాలి.

అప్పన్న—అందు కడ్డేమిటి చెల్లాయీ? నాస్థితికి తగిన సాయం చేస్తాను.

నీలమ్మ—అడ్డు రాకుండా ఉంటే అది పదివేలు. సాయం ఏమాత్రం చేసినా కోటిగుణితమే.

అప్పన్న—సాయం కూడా చేస్తాను.

తిరుమలమ్మ—పోనీ, మీరొకమాటు అవతలికి వెళ్లండి.

అప్పన్న—ఎక్కడ కూచోనూ?

తిరుమలమ్మ—ఈపూటకి మీయిష్టం.

అప్పన్న—మహాప్రసాదం. (వెళ్లిపోతాడు)

(నీలమ్మ ఆశ్చర్యంతో చూస్తుంది. తిరుమలమ్మ గంభీరంగా చూస్తుంది)

తిరుమలమ్మ—కూచో వదినా!

నీలమ్మ—(కూచుంటూ) ఇంకా కూచో మంటావా?

తిరుమలమ్మ—(పళ్లెం యెదట ఉంచి) తాంబూలం వేసుకో వదినా!

నీలమ్మ—నువ్వే యిలా అంటావేం వదినా! నాదశ నీకు తెలవదా?

తిరుమలమ్మ—నిశ్చయం అయేదాకా—(అర్థోక్తి)

నీలమ్మ—ఇంకా సందేహమేం?

తిరుమలమ్మ—కోయగూడేలా, చెంచుగూడేలా వెదకడం అయిందా?

నీలమ్మ—అంతా అయింది. నాపాపం పండిపోయింది. ఇక అసంగత యొత్తకు, మనన్నూ, దీక్షా చెడిపోతాయి. అగ్నిహోత్రంలో ఉరకడానికి బయలుదేరి వచ్చాను. వ్యవహారం యెదురుతిరిగితే యిదే కడసారం. యోగం ఉంటే మళ్లీ కలుసుకుంటాం. అత్తయ్యగార్ల సెలవు పొందడం అయింది. ఇక నీ ఆశీర్వచనం కోసమూ, నీ సెలవు కోసమూ వచ్చాను.

తిరుమలమ్మ—శుభం. నీకు జయం కలుగుతుంది. నీకోరికా, నీవ్రానికా తప్పకుండా నెరవేరుతాయి. నీచాకచక్యం యెంత మాత్రమూ వ్యర్థం కాదు. నీసాహసం స్తవనీయమే అవుతుంది. నీమొగమ్మీద కళ యేమీ తరిగిపోలేదు. మా అన్నయ్య బతికే ఉన్నారు. నువ్వు సుమంగళివి అవుతావు. సందేహం లేదు.

నీలమ్మ—అంత అదృష్టమా నాకు వదినా! దాని మాట అలా వుండనియ్యి. ఇది ముసలిపీనుక్కు నిద్రవేళ, ఆలస్యం అయితే కార్యం చెడిపోతుంది. తొరగా సెల విచ్చి పంపెయ్యి వదినా!

తిరుమలమ్మ—నిన్ను విడిచిపెట్టలేను వదినా? కాని నువ్వు కొండంత పనికి పూనుకుని ఉన్నావు. కనక అడ్డుపెట్టను. వెళ్లిరా. నీకార్యం సఫలం అవుతుంది. నువ్వు మళ్లీ యిక్కడికి వచ్చి నాకు సంతోషం కలిగిస్తావు. ఏమీ అనుమానం లేదు.

(తిరుమలమ్మా, నీలమ్మా కౌగిలించుకుంటారు. ఒకర్ని ఒకరు విడిచిపెట్టలేక, విడిచిపెట్టలేక విడిపోతారు. నీలమ్మ వెళ్లిపోతుంది.)

తిరుమలమ్మ—వదిన కిది చివరి పరీక్ష. రాక్షసుడు, రా జెలాం దాని కెలాంటి గతి తెచ్చిపెట్టామా!

..............ఉసురు తగలదూ అపురిక్కి!

ఏడో రంగం

(ఎక్కమ్మ నగరు. ఒక గదిలో కుడిడొక్కలో మంచి రక్తం కారుతూ ఉండగా "చచ్చాను బాబోయ్" అంటూ వొక దాసి కూలబడుతుంది. "ఏమిటే, ఏమిటే" అంటూ పరుగుపరుగున వచ్చి యింకోదాని దాన్ని పట్టుకుంది.)

మొదటిదాసి—డొక్కలో పొడిచాడే! పచ్చానే? పేగులు పైకి వచ్చాయేమో చూడూ.

రెండోదాసి—పేగులూ లేవు. చట్టుబండలూ లేవుగాని—యేదీ? చూడనియ్యి! (చూసి) పెద్ద గాయమే. ఎవడే పొడిచినవాడూ?

మొదటి దాసి—ఎవడో నాప్రాణాలకు దాపరించాడే వాణ్ణి పాతెయ్యా! (ఏడుస్తుంది)

రెండోదాసి—ఎవడే వాడూ?

మొదటిదాసి—ఎవడో అమ్మగారి చుట్టాన్నన్నాడు. "బాగా ఉన్నావుటే గంగూ" అంటూ వచ్చాడే వాడి దుంపతెగా.

రెండోదాసి—నువ్వెరగవూ!

మొదటిదాసి—వాడి మొగం నేనెప్పుడూ చూడలేదే. అమ్మగార్ని చూడాలనగా అనుమానం కలిగి, అదీ యిదీ అడుగుతూ ఉండగా ఆడుకుంటూ బుల్లిబాబు ఇలా వచ్చారు. వెంటనే ఆవచ్చిన చచ్చినాడు, కైజారు దూసి బుల్లిబాబుమీదకి ఉరికాడు. గభీమని నేనడ్డువెళ్లాను. తప్పిపోయి ఆపోటు బుల్లిబాబు చేతికి తగిలింది. రెండో పోటు నా కిక్కడ తగిలింది. ఎలా పోయాడే వాణ్ణి కోసెయ్యి!

రెండోదాసి—బుల్లిబా బేమయినట్టూ? అపాయం కలగలేదు కదా? (వెళ్లిపోతుంది)

మొదటిదాసి—చస్తూ ఉంటే నన్ను విడిచి వెళ్లిపోతావుటే?

రెండోదాసి—ముందు బుల్లిబాబు సంగతి చూడాలి. లేకపోతే మన పని ఉప్పుపాతరే. ఓర్చుకో, చూసి వస్తాను. (వెళ్లిపోతుంది)

మొదటిదాసి—(లేచి) నాకొడుకోయ్! నాకూతురోయ్! నేనిక బతకనర్రోయ్! నాప్రాణాలకు వాడెక్కడి దాపరించాడర్రోయ్? (ఏడుస్తూ లోపలకు వెళ్లిపోతుంది)

సశేషం

నవ్యసాహిత్య పరిషత్తు—ఒక జవాబు

అర్యా!

కాకినాడలో జరిగిందని చెప్పబడే నవ్యసాహిత్యసభ విషయమై "కాకినాడనగరప్రముఖులు దీనివిషయంలో ఔదాసీన్యం చూపించడం ఆశ్చర్యకరంగా కనపడింది" అనీ 'ఆహ్వానసంఘంవారు సాహిత్యపర్యాలోచనవిషయం కార్యక్రమంలో చేర్చనే లేదని వ్రాశారు. శ్రీ ... వారి ప్రబుద్ధాంధ్ర సంపాదకీయంలో ఈసందర్భంలో కొన్ని సంగతులు తెలియజేయవలసి ఉంది.

మొన్న, ఇక్కడ జరిగిన దన్న నవ్యసాహిత్యసభకు, ఆహ్వానసంఘసభ్యులు కావలెనని నావంటివాళ్ల దగ్గరకు కొందరు వచ్చారు. మాకు చేతనైన చందా యిచ్చుకొని కొంతమంది సభ్యులైనాం. అంతే.

ఆహ్వానసంఘం అనేది ఒకమాటైనా సమావేశపడటం కాని, సభాకార్యక్రమం ఏర్పాటుచేయడం కాని, అధ్యక్షుణ్ణి ఎన్నుకోవడం కాని, సభాప్రారంభం చేయడానికి ఒకరిని ఆహ్వానించడం కాని, నిర్ణయించడమైనట్లు తెలియలేదు. ఆహ్వానసంఘపు సభ్యులకే కొందరికి సభకు వచ్చేందుకు కార్యక్రమం తెలియలేదు: టిక్కెట్లు ఇవ్వలేదు. కార్యక్రమం జరిగించడంలో గాని యితరయేర్పాట్లలో గాని ఆహ్వానసంఘం అనేదానికి అవకాశమే దొరకలేదు.

విషయనిర్ణయసభ అనేది జరిగిందా? అనేక తీర్మానాలు వాటి విషయమై చర్చలు, నిండుసభలో నైనా వస్తాయని ఆశించాము. అదీ లేదు.

నవ్యసాహిత్యపరిషత్తు, నవయుగంలో అన్ని భావాలవారికి అక్కడ అవకాశం ఇచ్చి, ఏవిధంగా భాషను వాఙ్మయాన్ని అభివృద్ధి చేయడమో చర్చించి, నిర్ణయం చేయాలె. కావలసినంత కార్యం ఉన్నది. చేయవలసినవెన్నో: వ్యావహారికాంధ్రమునకు ఒక పద్ధతి, ఒక దారి లేక, ఎవరికి వారు స్వంతభాషలు ప్రాంతీయభేదాలు హెచ్చిపోతున్నాయి. అన్నిశబ్దాలు ప్రయోగించేటట్లు మన లిపిలో ఇప్పుడు వేసి కొత్త అక్షరాలను కల్పించుకోవడం, విజ్ఞానశాస్త్రాలకు, తత్వచారిత్రాదులకు సంబంధించి, భాషలో లోపంగా ఉన్న ఎన్నో పారిభాషికపదాల్ని సృజించడం, మొదలైన అత్యావశ్యకమైన పనులెన్నో ఉన్నవి. జాత్యభివృద్ధికి తోడ్పడే రచనలన్నీ—తత్వశాస్త్రం, ప్రకృతిశాస్త్రములు, చరిత్రలు మొదలయిన వన్నీ—ప్రకటించి వాఙ్మయాన్ని అభివృద్ధిచేయాలి. ఇవన్నీ వదలివేయడం ఏవో కొన్ని పాటలు పద్యాలు మాత్రం నవ్యసాహిత్యం అని గుర్తించడం జరుగుతోంది.

ఆంధ్రసాహిత్యపరిషత్తులో కనబడే సంకుచితభావాలు లోపాలు సవరించి, విశాలహృదయంతో ఈపరిషత్తు నవ్యసాహిత్యానికంతటికి పరిషత్తు అవుతుందనే ఆశతో ఉండి, కొంతమంది మేము సభ్యుల మయ్యాం.

చేతనైనంతమట్టుకు డబ్బు సహాయం తప్ప, ఇతరవిషయాల్లో ఆహ్వానసంఘసభ్యుల ప్రమేయం లేకుండానే అసభ జరిగింది. యాజమాన్యం అంతా అసభానాయకు లయిన కొందరు వ్యక్తులే వారికి ఉచితం అని తోచిన విధంగా జరుపుకున్నా రని వింటున్నాము. ఆవిషయంలో కాకినాడవాసులమీద, ఆహ్వానసంఘంవారిమీద బాధ్యత పెట్టడం న్యాయమేనా?

కాకినాడ } చిత్తగించవలెను.
౨౩-౨-౩౮ } మా. వెం. ఏ. క. రంగాచార్యులు
(వకీలు)

(ఈలేఖ చూడగా, మొన్న కాకినాడలో జరిగిన నవ్యసాహిత్యపరిషత్తు నిర్వహించడంలో ఆహ్వానసంఘంవారికి ఎలాంటి జోక్యమూ లేనట్టూ, చందా యివ్వడంతో వారి పని ముగిసినట్టూ, పైగా, వారిలో అనేకులు పరిషత్తుకు రాలేనట్టూ, రానాలన్నా ప్రవేశానికి అవకాశాలు కల్పించనట్టూ కనబడుతూ ఉంది. ఇంతేకాకుండా "యాజమాన్యం అంతా అసభానాయకు లయిన కొందరు వ్యక్తులే వారికి ఉచితం అని తోచిన విధంగా జరుపుకున్నారని వింటున్నాము" అనేమాటవల్ల ఆహ్వానసంఘంవారిలో అనేకులకు ఈసందర్భంలో అసంతృప్తి కలిగినట్టూ, అది అసమాత్రంగానే ఉన్నట్టూ స్ఫురిస్తూ ఉంది. అయితే: ఆహ్వానసంఘాధ్యక్షులయిన బులుసు వెంకటసుబ్బారావుపంతులుగారు ప్రారంభంలో తమ స్వాగత వచనాలు వినిపించి ఉన్నారు. కార్యదర్శులలో ఒకరైన సమయమంతుల అచ్చన్నపంతులుగారు కూడా ఒకటెరెండుమాట్లు వేదిక యెక్కి ఏవో కొన్ని సంగతులు సెలవిచ్చి ఉన్నారు. అయినప్పుడు రంగాచార్యులుగారు చెబుతూ ఉన్నది ఎంతవరకూ నిజం? ఆచార్యులుగారి కథనం అబద్ధమని కాని, నిజం అని కాని నిర్ధారణగా చెప్పడానికి మాకేమీ ఆధారాలు లేవు. కాని వచ్చి ఉన్నవారేనా ఆహ్వానసంఘసభ్యులు, సమావేశంలో, అంటీముట్టనట్టు సంచరించడంలో ఏవో కొన్ని అసందర్భాలు లేర్పడినట్టు దీనివల్ల బాగా అవగాహన అవుతోంది. నిజానికి అలాంటి సన్నివేశాలు ఉండడమే వస్తే ఆహ్వానసంఘాధ్యక్షులూ, కార్యదర్శులూ కూడా అధికారకంగా ప్రకటించడం చాలా అవసరం. నవ్యసాహిత్యనిర్మాతలకు ఆంధ్రసాహిత్యపరిషత్తు ఆదరంగాని, ప్రోత్సాహంగాని కలిగించడం లేదు. అసలు, వారి కందులో స్థానమే లేదు. ఇలాంటి స్థితిలో అత్యవసరంగా ఏర్పడిన నవ్యసాహిత్యపరిషత్తులో కూడా కొందరు నిరంకుశాధికారం చెలాయించడమూ, ఆశ్రయం యిచ్చిన ఆహ్వానసంఘంవారికి కూడా అందులో తగినంత బాధ్యత లేకపోవడమూ—ఇలాంటి సన్నివేశాలు కోరతగ్గవి కావు. కాలదృష్టి యెరుగని ముసలిపండితులకు కనపడకపోయినా, తెనుగుదేశంలో యిప్పుడు నవ్యసాహిత్యం హుటాహుటి సమికలతో పెంపందుతూ ఉంది. దానివల్ల యువకులలో చాలామందికి చిత్తసంస్కారం కూడా కలుగుతూ ఉంది. ఈకారణంవల్ల నవ్యసాహిత్యమునకు ఇప్పుడు పరిషత్తు ఏర్పడడం చాలా అవసరంగా ఉంది. ఏర్పడనే ఏర్పడింది కూడాను; కాని అడుగులోనే హంసపాదు వన్నట్లు ఈఅసందర్భాలేమిటి?

సంపాదకుడు)

వీరరసము.

జమ్మలమడక మాధవరామశర్మగారు

మానవుని సహజమైన అంతరంగచలనములో హేతుసాపేక్ష ఉండదని మనవిచేశాను. తామసప్రవృత్తిలో అనివార్యమయిన బాహ్యసాపేక్షను ఉపేక్షించుట చేయలేము. సత్వప్రవృత్తి స్తుశూన్యమై నట్టి తమోవ్యాపారం లోకాశ్రయమే, అయినా సాత్విక భావాలు కలిగేటప్పుడు ఈసమయంలో అనుసంధానం చేసుకోవాలి.

సాత్విక విశేషములో సృష్టితత్వము కూడుకొన్నది. ప్రళయ ప్రాధాన్యమును తామసము కబళించుకొన్నది. బౌద్ధ ప్రక్రియా వేశంతో చెప్పితే "శూన్యమునుండి ఉత్పత్తి, శూన్యములో ప్రళయము" అని అనక తప్పదు. ఇంతకన్న పూర్ణమునుండి సృష్టి వెలువడింది. పూర్ణములో లయము పొందుట అనటం సమంజస సిద్ధాంతం. మన సంఖ్యావ్యాసంలో ఈనిర్ణయం ఉంది. అద్యంతములలో పూర్ణత విశిష్టము. "౧-౦౦౦౦..." ఈసంఖ్యల అద్యంతములలో పూర్ణభావం ఉన్నది. ఉపక్రమనిర్వాహణాలలో ఐక్యం ఉండితీరుతుంది. అది అనన్యం. ఒకరజ్జువును అద్యంతాలు కలిపి ఏకరూపంగా చెయ్యవచ్చు. అప్పుడు సృష్ట్యాదిలోని బిందువు ఉత్పన్నమయినట్లు ఆభాసించుతుంది. అద్యంతాలలోని ఐక్యం అంతటా అనుస్యూతమయినపుడు మన అధ్యస్తవాదం అవ్యాహతంగా ధ్వనించుతుంది. బిందువులో నుండి సృష్టి, బిందువులోనికి సంహారము అనే విషయమును చక్రగ తిస్వగంభీర వేదులు అనుభవములోనుండి పోనీయరు.

స్థిరచింతనలో మునుగుతున్నవారికి సృష్టిసంహారములు ఏకరూపముగా గోచరింపవు. స్థూల అధ్యాసభావ్యానుగతంగా అర్థం చేసుకొన్నప్పుడు పూర్ణభావము ఏకత్వజ్ఞానము సుప్రకాశములవుతవి.

సాత్విక తామసములకు సృష్టిస్థితిలో భేదం ఉన్నది. విశిష్ట సృష్టిలో ఐక్యం ఉన్నది. తామసము లోకానుషంగంతో ఉన్నా అపేక్షమనటానికి క్షుణ్ణప్రక్రియ అవసరం. తామససంగము మొదటి దశలో, ఇదివరలో అనురక్తిమైన భేదకలన ఉంటుంది. తరువాత ఆభేదభావన సంవ్యాప్తమవుతుంది. ఈ అవస్థలో ఐక్యం అనుభావ్యం కావచ్చు.

ఇంద్రియలక్ష్యమయిన బాహిరపదార్థ సముదాయం తమోవ్యాపారములో నిమిత్తమయినా క్షణానుసంధానమును అనుసరించితే అనిమిత్తతాజ్ఞానం కుదురుతుంది. తమోవృత్తి అంతర్లీనమై మగ్నమైపోయినపుడు ఈ ఐక్యానుగృహీతమయిన అనిమిత్తతాజ్ఞానం సంకేతము. తామసమును కార్యసాధనముగా తలచినపుడు ఈ మర్మ అక్కరలేదు.

ప్రళయములో బిందుస్థితి, సృష్టిలో బిందుస్థితి ఉంటుందని మనవిచేశాను.

ప్రళయము సృష్టి వీటి ఐక్యావస్థ యయినవృత్తి ఇక్కడ వీరరసములో అవసరము.

వీరము తామససాత్వికము. నిమిత్తజ్ఞాన సహకృతమైన తామసప్రథమాంశము—దానిననుసరించి ఉపభోగ్యమవుతున్న సాత్వికతురీయాంశము కలసికొన్నప్పుడు వీరము కలుగుతుంది. తామసపక్షంలో ఉత్కటావేశంతో కూడుకొన్న సంరంభము గోచరింపక తప్పదు. తామసప్రవృత్తి వీరరస బీజావాపసుక్షేత్రము కాదు. ప్రథమక్షణంలో ఉత్పన్నమయిన సంహారకలన అవశ్యకము. తామసమైన కార్యారంభము ఉత్కటావేశము. అనిరోధము సహార్ద్రప్రవృత్తి కాదు. అద్య ప్రవృత్తి ప్రవృత్తి కాదు అరంభము అద్యప్రవృత్తి స్వరూపము. సహార్ద్రప్రవృత్తి కార్యపథంలో గోచరించే ప్రవర్తనము. ఈనిర్ధారావేశము వీరవ్యక్తి హేతువు. సాత్వికములోని సుఖాంశము దీనిలో మిళితమై సమగ్రత్వమును సంపాదించి వీరమును రసముగా చేయగలుగుతుంది. అందువలన తామససాత్వికము వీరరసము. సుషుప్తిలో జాగ్రదవస్థ మాదిరిగా తామసములోని సాత్వికము అనుభవములో సమగ్రమవుతుంది. హాయిగా నిద్రపట్టింది. "సుఖమహమస్వాప్సం" అనే ప్రత్యభిజ్ఞ సుషుప్తి జాగ్రత్తువల్ల కలుగుతుంది. నీరభాండముమీద ఉన్న చల్లదనము జలము కాదు. అది "నీరసము" అట్లాగే సుఖానుభవప్రత్యభిజ్ఞ అనుంచికల. అసంగంగా తామసములోని సాత్వికం ఉత్కటావేశ ధర్మము. హృదయపద్మములో జ్యోతీరూపమైన జీవాత్మ శ్వేతవర్ణముతో ఉన్న పూర్వదశవిశ్రాంతితో ఉంటే ధర్మము కలుగుతుంది.

వైదూర్యవర్ణశాసదశ విశ్రాంతిపొందితే "దానాదికృపామాత్సర్యము." అనుమనల్లనే వీరరసము. "మహేంద్ర దైవతో హేమ వర్ణోయం సముదాహృతః" అని వ్రాసిన విశ్వనాథకవిరాజు వచనం అత్యంతోపయుక్త కాదు. ఈ వీరరసమునకు దళవ్యయవిశ్రాంత్యనుగ మనము దానధర్మదయాభేదమును సంపాదించింది. ఈ భేదప్రస్తావమును ముందు మనవిచేస్తాను.

కార్యారంభానుసంధానములో ఆత్మానందప్రకాశము విస్తరించ కమయితే అది వీరరసము. చిత్తవృత్తిలోని విస్తృతి అహంతా ప్రత్యయ పరిపూర్ణము. "అహమేవం విధః" అనే పూర్ణాభిమానం హృదయంలో నిబిడమయినపుడే విస్తృతి గలుగుతుంది. ప్రాణిసామాన్యము అంతటా ఉత్కర్షను కోరటం సహజము. ఈ ఉత్కర్ష తన ఊహలో గోచరించేది గాని గొప్పవాడని తాననుకొనే వాళ్ళలో ప్రకాశించేది కాని కావచ్చు. తనకు అనుభవంలో ఉన్న దానిపైన ఆకాంక్ష ఉండదు. అందువలన ఉత్కర్ష అనుభూయమానమవుతూ ఉంటే ఆశకలుగదు. అహంకారప్రాంత అధిక్యమును అనుసరించుతుంది. జగత్తులో జని ధర్మములో ఉన్న జంతువు సుఖంగాలసమైనా శోకాకులమైనా ఉపశాంతశీలమయినా అభిమానప్రాణతతో ఉండక తప్పదు. ఈ మానిత్వమే చిత్తవిస్తృతిహేతువు. మానసికశక్తివలన ఈవిరోపాధిక విస్తారమునకు నిర్ణిద్రతకలుగవచ్చుకాని విస్తారము సహజముగా ఆత్మధర్మము. ఆత్మధర్మము ఉపభోగమార్గంలో ప్రవేశించినపుడు ఉదాత్తరీతినే అనుసరించుతుంది. అందువలన "ఉత్తమప్రకృతిర్వీరః"

ధీరోదాత్తనాయకుడే వీరరసాశ్రయయోగ్యతకలవాడు. భటాదిగతరంగా వీరవర్ణనము ఆస్వాద్యంకాలేదు. వీరరసము ఉత్తమప్రకృతి అంటే "ఉత్తమా చమత్కారాతిశయాధాయకతయారసాంతరాదుత్కృష్టా ప్రకృతిః స్వభావోయద్య" అని కూడా అర్థంచెప్పవచ్చు. అని శ్రీరామచరణః డన్నాడు.

అలంకారికులు చేసిన సంఖ్యానపద్ధతినిబట్టి రసముల తరతమ భావముకునుగదు. అసలు రసములలో స్వపరవిభాగము లేనట్లే తరతమ విచక్షణకూడా ఉండరాదు. అయినా అద్వైతవాదంలో మాదిరి ఉపాధిభేదమునుబట్టి క్రమికతతప్పదు.

"శృంగారహాస్యకరుణాః వీరాద్భుతభయానకాః" అనికొందరు "శృంగార వీర కరుణాద్భుత" అని కొందరు "శృంగార హాస్య కరుణారౌద్రవీరభయానకాః" అని కొందరు ఇష్టంవచ్చినట్లుగా రసను పలుకుతూ అట్లాంటి క్రమికతానుసంధానంలోని స్వారస్యాన్ని కూడా నిర్ణయించారు. కాని సాహిత్యసారపద్ధతిలో వీరరసము మూడవశ్రేకములో మొదటిది.

శృంగారము తరువాత ప్రాధాన్యమును జనాదరణమును వహించిన రసాలలో ఇది మొదటిది. అందువలననే తర్కవాగీశుడు రసాంతరోత్కృష్టస్వభావాన్ని దీనికి అంగీకరించాడు. వీరరసమునకు ఉన్న ప్రాధాన్యవిషయమై సామాన్యముగా ఎవరికీ అసూయ ఉండదు. దీనికి ఇంతప్రాధాన్యం ఎందుకురావాలి? అని కూడా లోకం ఎపుడూ ప్రశ్నింపదు. దీనికి ప్రాధాన్యం తగ్గినట్టు కనపడితే కారణం ఏమిటో! అనే ఆలోచన కలుగుతుంది. ఇప్పటి నీరసదరిద్రకాలంలో వీరరసాన్ని గురించిన ఆశంకే లేకపోవటం భారతదౌర్భాగ్యం.

వీరరసములో ఉత్సాహముస్థాయిభావము. ఇది అహంతాపర్యాయములో ఉండటమువలన అభిమానికమైన ఆనందము దీనిలో ఉంటుంది. ఉత్కటావేశములో కూడుకొన్న ఉత్కృష్టేచ్ఛసంస్కారబద్ధమయితే సహజముకావచ్చు. జన్మాంతరవాసనా రూపమయిన ఈనైసర్గికేచ్ఛ ఉదాత్తత్వమును సంపాదించి జీవితమును ఆదర్శప్రాయము చేయగలుగుతుంది. ప్రాక్జన్మీయ పుణ్యాపాకానుగతమయితే ఆధ్యాత్మికమైన ఇచ్ఛకూడా కలుగవచ్చు. నైసర్గికాధ్యాత్మికేచ్ఛలకున్న సూక్ష్మభేదమును వీరావాంతరప్రభేదములబట్టి మనము నిర్ణయించుకోవాలి. అన్నివిధములయిన ఈ భేదములలో ఆధ్యాత్మికేచ్ఛ సమవృత్తిని సంపాదించుతుంది. నైసర్గికేచ్ఛవలన ఒక ధర్మములోనో, దానములోనో, యుద్ధములోనో, విశేషాసక్తి కలుగవచ్చు. సాంప్రయోగికమైన ఇచ్ఛ వీరభేదములలో ఏకదేశవ్యాపి. ఈఇచ్ఛ వీరసామాన్యమునుబట్టి ఉండదు. సాంసర్గిక—ఔపమానిక—అభి... సభ్యుల మయోభ్యుదయుక పొందిన ఉత్సాహము పరిపుష్టమయినా చేతనైనంతమట్టుకు ... ఈ ...డు ఇచ్ఛలలో తనకు అభి... సభ్యుల ప్రమేయం లేకుం... —సాదృశ్యమువలన, ...చ్ఛలన్నీ అంతా ఆసభానాయకు లయిన ...సికొనటం ఉన్నది. పరాంగభావము పొందుతుంది ... తోచిన విధంగా జరుపుకు... మతమయిన పదార్థము ...సుసరణము...

అందువలన తదన్యవిషయకేచ్ఛ అభిమత పదార్థానుగతము కావలసినదే, మంత్రోత్సుకు పావలాలంచం ఇవ్వటం అధికారి అనుగ్రహం కోరకేగా.

ఇది కాక ఆహార్యకేచ్ఛనుగూడా పరిగణనలో చేర్చాలి. ఇచ్ఛాసముత్పత్తి అనుకరణ ప్రభావమువలనకూడా అవుతుంది. పూర్వకాలంలోని ఆదర్శపురుషుల అనుకరణం, ఇప్పటి మహనీయుల అనుకరణమూ నైసర్గికమైన ఇచ్ఛను పోషించి ఆస్వాదపథంలో ప్రాధాన్యము పొందినపుడు ప్రత్యేకంగా ఎన్నకలసిందే. ఒక దొంగవేషం ఇందులో జొరబడుతుంది. 'అహమేవంవిధః' అనే అహంకారప్రాణత తనకు ఉండుటం కాక లోకము అనుకోవాలని దాంభికేచ్ఛతో ఉండటం. తనప్రవృత్తి ఎట్లాఉన్నా సరే శ్రోత్రియఘాందసవేషం వేసి "వీడు అమాయకుడురా" అని లోకంలో అనుకునేటట్లు ప్రవర్తనచేసే తెలగాణ్యులమాదిరి. ఈదాంభికేచ్ఛానుగతమైన ఉత్సాహము రసపర్యంతస్థాయిత్వముతో ఉండి ఆస్వాద్యము అవుతుందో కాదో భావకప్రభాతలు విమర్శించాలి.

ఉత్కటావేశావిష్టమైన చిత్తవృత్తి ఔన్నత్యాభిలాషతో ఉండగా, కలిగే అనుభవములనుబట్టి ఉత్సాహోపాధులనుబట్టి వీరరసమునకు కలిగిన ప్రభేదములను అలంకారికులు అనేకరీతులుగా సంఖ్యానించారు. భరతుడు "దానవీరం ధర్మవీరం యుద్ధవీరం తథైవచ, రసంవీరమపి ప్రాహబ్రహ్మాత్రి విధమేవహి" అన్నాడు. "దానధర్మయుద్ధైర్దయయాచసమన్వితశ్చతుర్ధా" అని విశ్వనాథుడు రసగంగాధరంలో "బహవో వీరరసస్యశృంగారరసస్యేవప్రకారా నిరూపయితుంశక్యంతే" అని వ్రాసి సత్యపాండిత్యాల వీరములను కూడా పండితరాజు ఉదహరించాడు. అచ్యుతరాయలు ఇంతటితో తృప్తిపొందలేదు. దానదయాధర్మ సత్యవిద్యాతపోయత్నత్యాగయోగక్షమాసంపద్రూపకలాగానాహింసైశ్వర్యకీర్తిశ్రద్ధాభక్తి వీరములను వ్రాసి కాంత వీరముగూడా గ్రహించుకోమన్నాడు. "నచైకమస్యా సంఖ్యాత్వందోషః" అన్నాడు—రసభేదబాహుళ్యమును అనుసరించిన రసవైపుల్యము అలంకారికులకు అలంకామేనట అసంతృప్తులు ఇంకా భేదాలు ఊహింపవచ్చు—ముఖ్యమైన భోజనవీరం కలుపుకోండి ఇట్లా కలగలుపు చేయదలచుకొన్న పురుషులకు తక్కువసంఖ్య యుండదు.

అలంకారికుల అభిప్రాయములో వీరరసమునకు ప్రాధాన్యము ఉన్నది. రూపకశ్రేణిలో సర్వప్రధానమైన నాటకములో వీరశృంగారములనే ప్రధానముగా ప్రతిపాదించాలన్నారు. ఆనందవర్ధన మతానుసారంగా సర్వరసయోగ్యత నాటకానికి ఉన్నా శృంగారవీరములలో అన్యతరము ప్రధానప్రతిపాద్యమయితే నాటకానికి అనితరశోభకలుగుతుందని సహృదయులు అంగీకరించుచున్నారు. శ్రవ్యకావ్యమార్గములోకూడా ఒకప్రక్క శృంగారం వేరొకవంక వీరం సామాన్యంగా సమానంగా పరుగెత్తుతున్నవి. శృంగారంమాదిరిగా వీరరసంకూడా అందరకూ అనుభవపథంలో అం...

గాఢముగా లోనే ఉన్నది. అస్వాభావికమైన ఆలోచన పెట్టుకోకుండా ఆలోచించి చూస్తే వీరరసం ఎందుకు ప్రధానం కాదు ! ఇది అప్రధానమా ! అని మానసిలోకి అనుకోక తప్పదు. వీరరస ప్రభేదాలలోని మాహాత్మ్యము వీరమునకు గొప్పతనమును సంపాదించినది. నిత్యజీవన విధానం పరిశీలించిచూస్తే వీరానుభావం అంతటా సర్వత్రా సుఖంగా గోచరమగును. దానయుద్ధ దయా భేదాలలో పరలోక కాంక్షణీయ ఫలము లను దీర్ఘకాలం కనబడుతుంది. ఇతర భేదాలలో ఐహిక ఫలాపేక్ష అనులీనంగా నేడున్నది. స్వోపకారం పరోపకారం కలసి ఆవిరోధభావంతో వీరంలోనే సహగమనము చేస్తున్నవి. ఆ దానాలలో కానికి నిర్వ్యాజ భావమును సంపాదించటానికి వీర మేకమగును.

ధర్మాదికములలో సరస్వత్ర్యమములను ప్రధానముగా సంబంధించినట్లై ఉన్నదని చెప్పగలిగినది వీరమే. సృష్టికి స్థితిగతులకు మూలమాయి నా సంచారములకు కలుగుచున్నది. విశ్వవిశ్వ స్థితిగతులకు నాదిమమైన వీరమే మూలము. వీరములో అపరపూర్ణ సజ్జనులైనా పరాక్రమమే చెదులపెట్టుకొని ఉన్నది.

వీరరసము లేని సృష్టిలో జీవము లేదు. నియమానుగుణమైన సర్వ కలనములకు ప్రసారకమైనది వీరము. ఆశక్తి చాలనములో వీరమే ముఖ్యము. పూర్వమైన భౌతిక సంబంధము కార్యారంభానుగత వీరములోనే కూడుకొన్నది కాబట్టి అపరిహార్యమయిన ఆంతరంగిక శక్తి సమూహాలవాహినిగా అనుస్యూతమయింది. భౌతిక సంబంధమును విడిచిన భూతాత్మకు ప్రపంచములో స్థానము లేదు. భూతసృష్టిలో ఉన్నట్టి ఏ ప్రాణికి వీరముతో సంబంధము ఉండక పోదు.

విశ్వ నాట్య భావము వీరాధీనము. విశ్వాసన్నము వీరగుణము. విశ్వ సత్త్వము వీర సంకల్పము. విశ్వశక్తి వీర ప్రసాదము. విశ్వ సంహారము వీర విహారము.

విశ్వము ఉన్న ఫలాన పండితుడు కవి గాయకుడు. నేతవిధాత — నాయకుడు శేనే పాలకుడు పోషకుడు ద్రష్ట. నిర్వాహకుడు నాటకంలో వానికి అవకాశము లేదు. రాజకీయ తంత్రనే ప్రవీణుడయినాడు. వేద విహారీ వ్యాకరణుడు వీరుడయినాడు. విశ్వమునకు కర్త ఎంకనుడూ నాడు. వీరోత్సాహము కలవానికే సులువుగా ప్రసిద్ధి గౌరవము — సర్వమూను. మనమంత్రులు నిర్జీవులు కారు. మనము అవిద్యుడుగా ఉండటం సిగ్గు.

అందువలన వీరములో కూడుకొన్న ఉత్తేజనశక్తి విశ్వాత్మ వ్యాప్తికిని సత్యజీవము పోసినది. వృక్ష మూలములో కూడుకొన్న వీరరసము అంతటా సమరసముగా వ్యాపించి స్థితిని సంపాదించింది. వీర ప్రవాహము విశ్వసముద్రానికి జీవనధార. ఎవతెగని ఈ రస రూప అంతర్లీనమైనా విశ్వరూపము.

ఇట్లాంటి వీరరసమునకు అవ్యాహతమైన ప్రాధాన్యమును అంధులకైనా ఉపలాపముచేయదు. ఈ వీరరసము నానారూప విహారి యైనా అలంకారికుల అర్థిక దృష్టిలో ప్రధానముగా యుద్ధవీరము స్వరూప సాక్షాత్కారము చేసింది ఐహిక ప్రయోజకములకు మాదర. పారలౌకిక ప్రయోజన సంపాదకములకుగూడా దైవిక, యుద్ధవీరమే మూలమని భావకమూర్ధన్యులు భావించి ఉంటారు. అందువలన విభావానుభావవ్యభిచారిభావములను యుద్ధవీరానుగుణ్యంగా కూర్చారు. “ప్రతినాయకవర్తి నయవినయాసంమోహాస్త్రవసాయ బలశక్తిప్రతాప ప్రభావ విక్రమాధిక్షేపాదివిభావః స్థైర్యధైర్యశౌర్యగాంభీర్య త్యాగవైశారద్యాద్యనుభావః ధృతిస్మృతిగర్వామర్షమత్యావేగాదివ్యభిచారి ఉత్సాహస్థాయి భావశ్చర్వణీయతాం గతో వీరః” కావ్యానుశాసనం 77 Page హేమచంద్ర విరచితం.*

లౌకికమున అనుకూలమార్గంలో ప్రవర్తింపజేసేది యుద్ధవీరమే. ఈ నే రాజకీయతంత్రానికి సామ్యమును అనుభవంలో నిర్ణయం చేసుకొన్న ప్రజాపాలకులయినవారూ, వీరరసగుణికలను పెద్దరసాయనాల్లోనూ గా ప్రజాసామాన్యముచేత సేవింపచేసారు. అనుభవికలు గతిలో నే యుండి క్రింపబడిగా ఉత్కర్షనిక్రాష అయిన శాంత రాంతులకొంచెకెక్కలోయలను దిగిపోయినారు. ఈ వీర ప్రవాహము అసాధ్యమైనది. అందువల్లనే శృంగారములోకూడా ప్రవేశించింది. శృంగారము వీరంతో మైత్రి చేసుకొన్నది. వ్యవధానం ఉండరాని కామినీకాముకుల మధ్యకూడా ఒక్కొక్కప్పుడు వీరం అడ్డులేకుండా ప్రవేశించుచుండి. కాని ఇక్కడ అన్నది నయాలుదేరిన చేష్టలు శృంగార చేష్టలన్నారు. నిపుణప్రణయినీ ప్రసాదలబ్ధికి ప్రయుక్త సామదాన భేదోపాయములను అవలంబింపక తప్పదు. ప్రేయసి నాథ తాడనంతో ప్రసన్నుందని ప్రకటించినా అక్కడ శృంగారపుష్టత అయింది. శృంగారాపేక్ష అయిన వీరరసము శృంగారమునకంటె నే ప్రధానకంచుకము తొడుగుకొన్నది. అందువలన వీర ప్రాధాన్యం అప్రత్యక్షమ్యం కాదూ ! వీరరసానుభవితలు లోకంలో చాలామంది ఉన్నారు. వ్యవహారసన్నాలలో మెలుగుతున్న ఉదాత్త ప్రవృత్తులందరూ ఉన్నతభావాలతో పౌనః పున్యముగా వీరాస్వాదము చేస్తున్నారు. వీరోపాధికమైన కర్తృత్వము విశాలహృదయములలోనూ గాఢా కొలువిరిసిన హృదయ లోకానికి రసానందత్వమును సంపాదించుతోంది. ఈ వీరచర్యగా భౌతికనిమిత్తమైనా శరీర ప్రతిబింబనము పొందక జీవశక్తికి ఉద్రేకమును సంపాదించుతుంది.

ధ్వనియములో వెలువడిన ఉత్సాహశక్తి ఊర్ధ్వ కాయములో ఉత్కర్షలో కూడుకొన్న ఉద్గమముపొంది నాడీ సముదాయమును ఒక్కసారి పలకరించి నవ్యశక్తివిలాసముతో మిశ్రితమైన యోగానందమును సంపాదించటానికి సమర్థమైనది వీరరసమే—అవ్యాహత

* సంధ్యాదిగుణానాం సమ్యక్ప్రయోగో నయః ఇంద్రియజయో వినయః. అసంమోహః అధ్యవసాయోవస్తు తత్త్వనిశ్చయః మంత్రదర్శితా హస్త్యశ్వరథపదాతం బలం. అవస్కన్దయుద్ధాదౌ సామర్థ్యం శక్తిః శత్రువిషయ సంతాపకారిణీప్రసిద్ధిః ప్రతాపః అభిజనధనమంత్రసంపత్ ప్రభావః.

మైన దీని ప్రాధాన్యం అనుకూలవృత్తితో అందరిలో అనుస్యూతమైంది.

ఔచిత్యపరీక్షరసములలో అత్యావశ్యకమని ఆనందవర్ధనుడు స్వోపజ్ఞతో అను శాసనము చేస్తున్నాడు. ఎంతఉత్తమమ్మైనవిలాసమైనా ఔచిత్య చారిత్ర్యం కలుసుకొన్నట్లయితే లశునలిప్తకుసుమశేఖరములో మాదిరిగా చమత్కారము తిరోహితమవుతుంది. "ప్రసన్నమధురధీరాహీనవృత్తి:" అనిసుగుణంగా ఘటనావిశేషం విలసనం పొందాలి. ఔచిత్యము రసోపనిషత్తు. అనౌచిత్యము రసభంగకారణము. ఉత్పాద్యవస్తుకథలో దివ్యౌచిత్యము పనికిరాదు. గ్రంథములో స్వీకార్యమైనవస్తువు ప్రబంధప్రఖ్యాతము కావాలి. నాయకుడు ప్రఖ్యాతోదాత్తుడు కావాలి. ఇట్లాంటి నిబంధనములో కవిస్వాతంత్ర్యము కాదు. లేకపోతే ఒకమాకపడి వెర్రిపుర్రి కయవేసి పోతారని ప్రాచీనులు తలిచారు.

ఉత్తరరామచరిత మున గ్రంథాలలో ప్రాముఖ్యముగా వర్ణింపబడ్డాని మనవిచేశాను. మన ఆదికావ్యము వీరరసనిబంధనమే "మహాభారతము మహాభారతముచ్యతే" అని ప్రసిద్ధిపొందిన భారతము వీరరసమే. ఈ రెండు మహాగ్రంథములను అనుసరించి యేర్పడిన వాఙ్మయం ప్రధానంగా లేకపోలేదు. రాజాశ్రయంలో ఉన్న తన్మానంపొందిన కవిచంద్రులు రాజమతానుసారంగా కొన్ని కొన్ని గ్రంథాలలో శృంగారానికి ప్రాధాన్యం చూపించినా కూడా అంతగా గుణీభూతం కానందుకు మనం సంతోషించవలసిందే. ముగ్ధల స్వభావంలో కూడుకొన్న అబలాజనంతో అవసరం లేదని తలచి కవిస్వాతంత్ర్యరసనిబంధనం ఉన్న గ్రంథాలలో స్త్రీలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. నేటికాలపు స్త్రీలు కొందరు మాటలతో వారిని నిరసించుతారు కాని వారి అభిప్రాయంలో ఇట్లాంటి కవి భణితంతో ప్రకాశించిన ఆమెవాళ్లు గోచరించలేదు. సంస్కృత కావ్యవాఙ్మయంలో వీరరసప్రధానక కావ్యాలు ఎక్కువగా ఉన్నవేమో అనిపించుతుంది. కాని కావ్యాలలో ప్రసిద్ధమయిన వీరరసము ఆస్వాద్యమై భావనాపథంలోనే విహరించింది కాని ప్రవర్తనలో అంత ఆచారానాన్ని గ్రహించలేదు. ఆ గ్రంథాల నిర్మాతల తాత్పర్యంకూడా అంతే నేమో అని ఊహ కలుగుతోంది. అకవులు ధన్యులయినారు. వాళ్ల ఈప్సితఫలం వాళ్లకు సిద్ధించింది.

ఆంధ్రగ్రంథాలలో సంగతి చూచుకుంటే ముందుగా సంప్రదాయాలలో కూడా వీరసావేదన కలుగుతుంది. "ఈ ప్రబంధంలో వీరరసం ప్రధానప్రతిపాద్యంగా ఉన్నది." అని చెప్పటానికి అర్హములయిన గ్రంథాలు మనకు ఎక్కువగా లేవను కుంటాను. రాజులు సుభిక్షంగా రాజ్యపరిపాలన చేసారు. ప్రజలు సుఖులై శృంగారమతులయినారు. వ్యాపారంతరంలేమ కొట్టి పాలకులు పగటి వేళలలో అంతఃపురకార్యాలు లేనపుడు భక్తిపరులయినారు. వీరోత్సాహాన్ని అంతగా తలచుకోవలసిన అవసరం లేకపోయింది కాబోలు.

పల్నాటి వీరచరిత్రలోని ప్రాభవం చామకులకు అవగాహన కాదని ఎవరూ అనరు. శ్రీనాథుని కలము సర్వతోముఖము. ఒక ముఖముతో శృంగారమును పలుకరించింది. రెండవదానిలోనుండి అభివ్యక్తమయిన వీరరసము మూర్తమై కదుడుకట్టి వీరచరిత్రలో సింహాసనం వేసుకున్నది. ఏకదేశాస్వాదములో అరితేరిన ఆంధ్రప్రజ వీరరసమునకు వెన్నుచూపించింది అని అనుకొని సింహావలోకనం చేయవలసిందని కోరుతాను. పలనాటిసీమలోని బాలుడు సిరాగ్రేసరుడయినాడు. కొగ్గంపూడిలోని కార్యగంధము నిత్యనూతనమే. జంగంపుకథలో కూడుకొన్నా చిన్నపరిడ్డికథ చిన్నవుడు కన్నెలయినా, చిన్నలయినా "వీరోత్సాహకినుయమేమి" అని అనిపించుతారు. బొమ్మలికి కోరికగా అలకించితే గుర్రాలు పిట్టలూ అందరూ బెబ్బులి ఉత్సాహం పొందవలసిందే. ఏమి! అట్లాంటి వీరగ్రంథాలు ఏవీ! ఆ నేమాటకు ప్రాధాన్యంలో స్థానం కలిగే పుస్తకాలు ముసుగు తీసుకుంటూన్నయ్యా?

నవ్యసాహిత్య పరిశోధకులు లక్షణాలు వెదకటంలో చూపుతున్న శ్రద్ధను వీరగ్రంథాన్వేషణంలోకూడా చూపరాదా? అని అభిమానులు ఎందుకు ప్రశ్నించకూడదంటాను. సాహసోత్సాహంతో అట్లాంటి వీరకృషిచేసే విమర్శకులు తమ విమర్శకత్వాన్ని పరిశోధకత్వాన్ని సఫలపరచుకుంటున్నారని వీరమాత సంతోషించి వారిని ఆశీర్వదించుతుంది, దాంపత్యకాంక్షమానిక పరిశోధకులు సుకృతాత్ములను పొందగలుగుతారా?

ప్రకృతకాలికవాఙ్మయంలోని కొన్ని పిచ్చిపిచ్చి నాటకాలలో వీరరసం ఉన్నదని తప్పక కర్తలయిన కవులనుకున్నా ప్రధానంగా "నేను" అంటూ వీరరసం ప్రకాశించటంలేదు. నేటికాలపరీత ప్రణయకవిత్వంలో పెట్టితలలు వేసిన శృంగారవేషాన్ని వీరంకూడా వేసుకోక తప్పిందికాదు.

ఇప్పటి నవీనభారతం సుక్షేత్రంతో ఎలుగెత్తి ఘోషిస్తుంటూ వీరానికి స్వాగతంపలకవలసివచ్చిన అవసరం వచ్చింది. కాకవుల కీర్తనలు వినపడలేదు. వాళ్లే అస్వస్థతలోనే వాళ్లు కొట్టుకుంటున్నారు. అసలు కవిసమాజులు ససయతో వ్రాసిన పాటలలో వీరరసము కలియలేదు. కొందరకు ఆరసలేశమున్నా అది అవి పులోదసరోగంలో కలతపెట్టటంలేదు. అవిగ్నమైన అభ్యులు చాలకొన్ని మనస్సులోకం ఆస్వాదనలో ఆనందం పొందటానికి తగినశక్తి లేకుండా ఉన్నది. ఈఆవేశముతో కూడుకొని పర్యవేక్షణము చేస్తూఉన్న ఏకాత్ములకు ఆవరణభంగము కలుగజేసే ఆవసరములేదు. ఆంధ్రలోకములో అంధత్వము లేదు కాని ఆ నేత్రము విస్మృతము కాలేదు. చెదరిచెదరిపోయి సమయపాటులేని ఆపదను కన్నులలో నదరు చూడుకొనలేదు. కాని లోకము బుభుక్షితమైనది. వీరాన్నము కావలయును. పిపాసువు అయినది. వీరరసము కావలయును. మసకకన్నులతో ఉన్నది. వీరాంజనము కావలయును. నేటికి సహృదయుడయిన కవివరుడు ఇంకనూ ఉదయించలేదా?

కాటుకచీకటితో కలసి హృదయకోణములోని గూహితమై నిలీనమైన ఉత్సాహశక్తిని ఉద్రేకించి ప్రదీపింప జేయగలవాడే, నిర్విఘ్నలోకం సహాయపడకపోయినా వీరరసాధదేవతమహేంద్రుడై అప్సరఃకన్యకలచేత అకవిపీఠుని వీరగానమును గానింపజేస్తాడు. అప్పుడు వీరపాత్రలోని అమృతమును ఆతడే మనల నందరిని త్రావింపచేస్తాడు.

ప్రస్తుతాంధ్రరంగస్థలం

ఆర్యా! నమస్తే.

దక్షిణభారతముపై-తత్రాపి తెనుగు నట్టింట 'ఇంతింతై ఇక నింతయై మరియు దానింతై' విలయతాండవం చేస్తూఉన్న హిందీని ఎదుర్కొని-ప్రచారకుల తేనె పూతలోఉన్న కట్టుచేమను విప్పిచెప్పి మీరు తెనుగునాటి పరువును రక్షించడానికి చేసిన యత్నమునకు చాలాసంతోషం.

మీవలె మనపొరుగు కర్ణాటసాహిత్యపరిషత్తు కూడా హిందీసవతి తల్లిప్రేమను కనుక్కొని పూర్తిగా హిందీని ప్రతిఘటిస్తున్నదని వింటే మీమార్గం అనఘమైనదని తెలుస్తుంది.

ఒక యుగలో దేశీయులంతా ముగ్ధులై ఆపమార్గమునకు దొర్లిపోతూఉంటే ఒక అభిజ్ఞ సాహసికుడు చేయవలసినపనిని మీరుచేశారు. మీరు తెచ్చిపెట్టిన ఈసమస్య ప్రత్యాంధ్రుని హృదయాన్ని ఒకఊపు ఊపింది. అనుకూలంగానో-ప్రతికూలంగానో. హిందీని ఉంచవలసినవోటు-నట్టిల్లా—నడిబజారా? అనే ప్రశ్న, సద్దన్నా తెనుగువారి నల్లగుండెను పట్టుకు దిగలాగుతున్నది. సంవత్సరంపైగా నాయించిన మీధంకా అందరికీ వినిపించింది. ఇకచాలు. ఈయేటితో ఈచలమును ఇంకొక ఆంధ్రదుస్థితిపైపు మరల్చి ప్రబుద్ధాంధ్రకు అవ్వాగ్రతను ఆపాదించండి.

ప్రస్తుతాంధ్రరంగస్థలం చాలా తప్పుదారుల పడిపోయి మిక్కిలి హీనస్థితిలో ఉంది. ఆంధ్రత్వపు జీవనాడి తడవి, తెనుగుకళల తరుణోపాయం వెదకి మనరంగస్థలాలను మంచిస్థితికి గెంటుకు రావలసిన బాధ్యత ఆంధ్రప్రబుద్ధులదని యెలుగెత్తి చాటాలి. ఇదివరకు మీరీ సూచన చెయ్యకపోలేదు. కాని హిందీని యెదుర్కొన్నంతపట్టు కనిపించలేదు. ఆనాట్యవిషయం ఆసంచికను దాటి ఎంతోదూరం రాలేక పోయింది.

హిందీని ఎదుర్కొనడం పరిమితప్రయోజకమే. ఇది ఒక్కటి ఆంధ్రవ్యక్తిత్వమును మాత్రమే నిలుపుతుంది. ఆంధ్రరంగమును బాగుచేసే ఉద్దేశం మాత్రం, అపరిమితప్రయోజకము-ఆంధ్రసారస్వతోద్ధారకమును. కనుక హిందీని ఆటంకపరచే దీక్షనూ-ప్రయత్నమునూ, తెనుగు నాటకాల దీనస్థితిపైపు త్రిప్పండి-త్రిప్పించండి. ౧ నాట్యకళయొక్క పూర్వాపరచరిత్ర ౨ తెనుగురంగాల ధోరణి ౩ నానాటికి నాటకగతులు ౪ కంట్రాక్టునాటకాలు ౫ కిరాయినటులు ౬ ఒన్సుమోర్లు ౭ ఆంధ్రసభ్యత ౮ తెనుగుటాకీలు ౯ టాకీలోని టాకీ నటనము ఇట్లాంటివాటిని గురించి ఖచ్చితంగా విమర్శించే వ్యాసాలుకోరి రప్పించి మీరు వ్రాసి ప్రబుద్ధాంధ్రద్వారా తెనుగు రంగాల్ని మరమ్మత్తు చేయండి. ఆంధ్రుల కళాభిరుచి వట్టిపశుప్రవృత్తిఅనే అపకీర్తి తప్పించడానికి మీశక్తిని వినియోగించండి. సుహృద్భావముతో ఈసలహాలను చూచి ఇందులోవి ఏవైనా ఉపాదేయములైతే ఆంధ్రప్రబుద్ధుల కందించండి.

రామచంద్రపురం } ఇట్లు,
మీ
౧౯—౭—౩౬ } హనుమదింద్రకంటి

(మామిత్రులు హనుమదింద్రకంటిగారు రాసిన యీలేఖను మేము చాలా సంతోషంతో ప్రకటిస్తున్నాము. ఇందులో, వారు, నాట్యకళకు సంబంధించిన అనేకవిషయాలను తీవ్రచర్చలు జరిపి ఒకదారికి తేవలసిన ఆవశ్యకాన్ని చాలా స్పష్టంగా నిరూపించారు.

తెనుగుదేశంలో నాటకప్రదర్శనాల ప్రారంభం యివాళా నిన్నా కాదు. నటులు కావలసినంతమంది తయారైనారు. ద్రష్టలున్నూ లక్షలకొద్దీ తయారైనారు. నాటకప్రణేతల సంఖ్యకూడా చాలా యెక్కువగానే ఉన్నది.

మనవారిలో నాటకాభిరుచి, ఒక్కొక్క నటుడు, ఒక్కొక్క రాత్రి ఒక్కొక్క వేషం వెయ్యడానికి నూరేసిరూపాయలు నిక్కచ్చిగా వసూలుచేసేటంతగానూ, నాటకప్రదర్శనాలు కంట్రాక్టు చేయడానికనేకులు పోటీలుపడేటంతవరకూనూ పెరిగింది.

కాని ఒకరికీ కళమీద దృష్టి లేదు. పైగా ఒకరోజుకంటే ఒకరోజు ఉన్న గోడు కూడా చెడిపోతూ ఉన్నది.

ఇవాళ నాటకం చూడడానికి వెళ్లడం అంటే సంతకు వెళ్లడం-గోసంగిపాటలూ, గాసటబీసటప్రేలాపాలూ వినడం—ఇలా ఉన్నది. తెనుగుజాతి యీవిషయంలో ముందుకి అడుగు వెయ్యడం లేదు. వెనక్కి దిగజారడం కూడా లేదు. పక్కపక్కలకు తూలుతూ సాలోపుల్లో పల్టీలు కొడుతూ ఉన్నది.

సంగీతానికి దక్షిణదేశంలో గల ప్రత్యేకకర్ణాటకకత్తును పరమావధి పొందించిన మహానుభావుడు, ఆంధ్రుడు: కాని మన నటులకు కర్ణాటకసంగీతం అంటే అన్నద్వేషం కంటేనూ ఎక్కువ ద్వేషం. పోనీ అంటే హిందూస్థానీకత్తు వారికి కొరకబడలేదు. అసలు ద్రావిడభాషాకుటుంబానికీ—విశేషించి రాజంతమైన ఆంధ్రభాషకూ హిందూస్థానీసంగతానికీ కిటుకులని దనే జ్ఞానమే లేదు మనవారికి పైగా, ఏసంకరరాగాలో తీయడమే గాని మన నటులలో అనేకులకు శాస్త్రజ్ఞానం కూడా పూర్తిగా లేదు.

నాటకప్రణేతల సంగతి చూదామంటే ఇందుకు తగినట్టుగానే ఉన్నది. ఇప్పుడు ప్రదర్శించేవే అనేక నాటకాల కర్తలకు శాస్త్రజ్ఞానం లేదు. శ్రుతపాండిత్యమేనా లేదు. లోకానుభవం అసలే లేదు. దీనికి తోడు మన నటులు ఆనాటకాలను ఇష్టం వచ్చినట్లూ మార్చివేస్తారు. వచనంతీసేసి పద్యాలు, పద్యాలనుపీకివేసి పాటలు. ఆపాటలేనా బొంబాయినుంచో కలకత్తానుంచో ఢిల్లీనుంచో దిగుమతిఅయిన చౌకరకాలకు అనుకరణాలు. పైగా కథాసరణినే మార్చివెయ్యడం. రెండుమూడు నాటకాలలోనుంచి ముక్కలు తీసి అతకడం. కొత్త భాగాలు చేర్చడం.

ఈ నాటకప్రణేతలకూ, యీనటులకూ తగినట్టు ద్రష్టలు. అంతమందిద్రష్టలూ సంగీతంకోసం వెళుతూన్నారందామా, వారిలో నూటికి తొంభైతొమ్మండుగురు పేరుపొందిన గాయకులు వచ్చి ఉచితంగా పాటకచేరి చేస్తూన్నారంటే ఆవేపుకే చూడరు, కవిత్వంకోసమూ, భావాల కోసమూ వెళుతున్నారందామా;

ఆవిషయాలే వారెరుగరు. పోనీ, కథకోసం వెడుతున్నారందామా. వాటిలో అవస్త్రేష్టే కనపడదు. కాని నాటకశాల నిండిపోతుంటుంది. కంట్రాక్టరు ఖజానా పెరిగి నిండుతుంది. "నాకోసం యెందరువుంది వచ్చారో" అని నటులకు సిగ్గూ ముసురుకుంటుంది.

ఈ నాటకప్రదర్శనాలవల్ల, చివరికి, కన్నీరుకారుస్తూ దాగులకుగూడా లాగొస్తూ వున్నది: నాటకశాలలకు ఏవీ ప్రత్యేకలేదు.

సీనరీ చూసినా, పాటలు చూసినా మన చిత్రకళకు గూడా నాటకశాలలో బహిష్కారమే కనబడుతూ వున్నది.

ఈ పరిస్థితులు చూస్తే ప్రబుద్ధులైన హనుమదింద్రకంటిగారివంటి యువకులకు— అధునికాంధ్రవాఙ్మయనిర్మాతలలో మంచి భవిష్యత్తు కలవారికి అవేదన కలగడంలో ఆశ్చర్యం లేదు.

అయితే ప్రబుద్ధాంధ్రను ఈసంగతి తెలవకపోలేదు. ఈసంకల్పమూ, యీప్రయత్నమూ కూడా లేకపోలేదు. హనుమదింద్రకంటిగారు కూడా ఈవిషయం స్మరిస్తున్నారు. కాని వారు అప్పట్లో ఇలాగ ప్రకటించలేదు.

నాటకశాల సంకల్పానికి ప్రబుద్ధాంధ్రలో గట్టిగా పునాదివేయాలి. ఏ నాటి "ఆంధ్రుల—నాట్యకళ" అనే వ్యాసం ప్రకటిస్తూ మేము, ఈవిషయంలో చర్చలకు ప్రారంభం చేశాము. దానిమీద మామిత్రులు కొందరు కొంత చర్చించారు కూడా. ఏ గారు రెండు మూడు వ్యాసాలు, చాలా విలువగలవి రాశారు. అంతే.

అప్పుడు మరెవ్వరూ ఆవిషయం కలగచేసుకోలేదు. కాని ఏడెనిమిదేండ్లనుంచి మిత్రులు మాత్రం మాకు యీవిషయం సూచిస్తూ వచ్చారు.

సరే.

ఇప్పటికేమీ మించిపోలేదు.

మామిత్రులు హనుమదింద్రకంటిగారి సూచన ననుసరించి మేము ఇప్పుడు నాట్యకళకు సంబంధించిన చర్చలకు మళ్లీ ప్రారంభోత్సవం చేస్తున్నాము. నటులకు సంబంధించిన సకలవిషయాలలోనూ, నాటకాలకు సంబంధించిన అన్ని అంగాలలోనూ, సోదరవిమర్శనములు కోరుతున్నాము. ఒక్కొక్క నాటకాన్ని గురించి, ఒక్కొక్క నటుని గురించీ, వ్యక్తిద్వేషం లేకుండా బాధ్యత వహించి రాయబడ్డ వ్యాసాలను అన్నిటినీ ప్రకటిస్తాము.

ఆంధ్రనాటకరంగాన్ని శాశ్వతంగా చెయ్యాలని హనుమదింద్రకంటిగారి సంకల్పం. అవిచ్ఛిన్నంగా కూడా చెయ్యాలని మాపూనిక.

నాటకాలతో పాటు టాకీఫిల్ములను గురించి కూడా మనం చాలా పనిచెయ్యవలసి వున్నది. తెనుగులో టాకీ తయ్యారు అంటే డైరక్టర్లకు ఏమీ సిగ్గే లేకుండా వున్నది. నటులకు అప్పుడే తల బిరుసు కట్టిపోయింది. కాని దేశీయులు తెనుగుటాకీలు చూడడానికి సిగ్గు పడుతున్నారు. కారణం తమకు తెలిసిన భాషలో టాకీలు రావడమే. చివరికి తెనుగుటాకీల గతి పసిపిల్లలతో ఫిల్ముతీసేటంతవరకూ వెళ్లి పోయింది. రాష్ట్రేతరులైన అన్యభాషలవారు మన డబ్బు దోచుకోడానికి ఏవ్యాపారాన్నైనా అంగీకరించి సిద్ధపడతారు. ఇకనేల మరో వ్యాసంలో చెలామణీ కాలేక వారి నాటకాలయింపజేసిన ఎంగిలి మెతుకులతో తృప్తిపడేవారు మనలో చాలామంది కనబడుతున్నారు. మనం యీదురవస్థను తప్పించుకోవాలి. హనుమదింద్రకంటిగారు కూడా యీవిషయం ఉద్దేశించే వున్నారు.

చాలా సంతోషం.

ఈచర్చలకు సంబంధించినవాటిలో విద్యార్థులైన ఒక్కొక్క వ్యాసానికి మేము అయిదేసి రూపాయల చొప్పున బహుమానం యిస్తాము. వ్యాసంలో భాష, శైలి, హేతువిన్యాసం, నిర్మాణం ఇలాంటివన్నీ సరిగా వుండాలి.

బ్రాహ్మణ—

ఈసలహా యిస్తూ, మామిత్రులు హనుమదింద్రకంటిగారు, హిందీని గురించి ప్రాతికూల్యం యింక కట్టిపెట్టవలసిందని మాకు సూచన చేశారు. కృతజ్ఞులము.

కాని వీలులేదు.

అది కట్టిపెట్టడానికింకా సమయం రాలేదు. కాంగ్రెస్సును మధ్యపెట్టి, పక్షిణాదేశభాషలను చంపివేసి, వాటిస్థానే తమ భాషను ప్రతిష్ఠించాలని తీవ్రప్రయత్నాలు చేస్తూ వున్న హిందూస్థానీల కింకా మనవారు గుణపాఠం నేర్పడం లేదు. ఈమధ్య కాంగ్రెస్సు అధ్యక్షునితో కలిసి మన్సూరు హిందూస్థానీలు వచ్చి ఇక్కడి పాండిత్యయశోయుతులకు పురమెక్కించి వెళ్లారు. వారు మన లిపులకు కూడా యెసరుపెడుతూ మాట్లాడారు.

అయితే: ఇక యెంతో కాలం ఆక్కరలేదు. గుంటూరు నగరాలలో యువకులు హిందీని పూర్తిగా యెదిరిస్తున్నారు. కాంగ్రెస్సు ఉత్తరహిందూస్థానానికే ప్రాముఖ్యం యిస్తూ యెంతో నిష్ఠూరమిక్కడే సుడిగొనుతూ వున్నది. కనక తత్ప్రత్యేయులైన దాక్షిణాత్యప్రముఖులు హిందూస్థానీల మాయావాగురులలో యిరుక్కుపోతున్నారు: కాని సోదరభాషాన్ని ప్రేమించే యువకులకు ప్రపంచమంతటితోనూ సంబంధం వున్నది కనక—వుండితీరాలి కనక వారు హిందీ నిరుపయోగితనూ, దురాక్రమణాన్నీ పూర్తిగా గుర్తించగలరు.

ఏది యేమయినా, ప్రబుద్ధాంధ్ర, యిప్పట్లో హిందీప్రాతికూల్యాన్ని విడిచిపెట్టలేదు.

సంపాదకుడు)

సంపాదకుని కల కూడా కథే

కొల్లూరు ధర్మా[illegible] గారు

[illegible]కమీ తోచలేదు. [illegible] నాలుగురోజులుంది. ప్రెస్సుకి అప్ప[illegible]మేదో రేపు సమయం యివ్వకపోతే నాలుగోతారీకు నాటికి పత్రిక [illegible]కాదు. వారపత్రికతో సాగలేక మాసపత్రిక పెట్టినా, [illegible] మైలైనసుమతోసం— [illegible] [illegible].

[illegible] గదిలో కూర్చున్నాడు. టేబిలు మీద [illegible] వెలుగుతూంది. టేబిలునిండా కట్టలుకొద్దీ వ్యాసాలు [illegible]న్నాయి. కుర్చీలో కూర్చుని ఒక్కొక్కటే తీసి [illegible] [illegible]. ఎంపికకి [illegible] ప్రకటించిన యీ సామగ్రిలో [illegible] [illegible]మని. 'ఇది ప్రచురించి, ఎదిగుక్కో' [illegible] ఎప్పుడు [illegible] ఎప్పటికి తేలులగిలదు! [illegible] అమూలా[illegible]దూతూ. [illegible] స్వేచ్ఛగా దిద్దు బొట్లు చేస్తూ, [illegible]లో పెడుతున్నాడు. [illegible] [illegible] దొరకలేదు. [illegible]లో చేరిన [illegible] [illegible]లోకి [illegible] చాలిందికాదు!

[illegible] లేదు! ఇంకా నేంచెయ్యాలి! [illegible] [illegible] [illegible] వ్యాసమేదైనా వేస్తేనో!

"[illegible]యా!

తామీ వ్యాసమును వెంటనే ప్రచురించి ఆసంచిక [illegible] ఏ. పి. చేయ ప్రార్థన.", ఇత్యాది— [illegible] [illegible]ంది.

[illegible] గడియారం పదిన్నర కొట్టింది. [illegible] కుర్చీలో [illegible] [illegible]. [illegible] [illegible] గడియారపు [illegible]తో. [illegible] ఆకాశంలో [illegible] [illegible]తూంది. [illegible] [illegible]లో...... [illegible] [illegible] చేసిన [illegible] [illegible]. కథానాయికకోసం [illegible] [illegible]లో [illegible]. చిన్న నిద్రముబ్బు [illegible].

* * * *

[illegible] పడుగుల పాటుగా వీధి [illegible] బొదేస్తున్నాడు. [illegible] తీసేసరికి పోలీసు ఇన్స్పెక్టరు [illegible] "[illegible]" [illegible]. 'దయ చేయండి' అని మేడమీదకు [illegible] తీసెడు. [illegible] [illegible] చెప్పా[illegible]. క్రిందటి నెలలో తన [illegible] [illegible] విస్మయుడై వుంటాడు. బహుశా [illegible] [illegible] [illegible]. డీ. ఉద్యోగం యివ్వదలిచి నట్టుంది. అసలే కవి, అందు[illegible] సంపాదకుడు! తనకీ తన కలానికీ ప్రపంచంలో లొంగని దేముంది! లోకాన్ని [illegible] సిరాతో యీడ్పించగలడు, [illegible]; సృష్టించగలడు, సంహరించగలడు; సర్వసాక్షిగా [illegible]. తనని గౌరవించడం లోకానికే గౌరవం!

[illegible] తన యెదటి కుర్చీలో ఇన్స్పెక్టరు [illegible] ఒక [illegible] జేబులోంచి [illegible] తీసెడు. [illegible] అది [illegible] చూసుకున్నాడు. [illegible]! [illegible]ద్రోహానికి తన మీద [illegible]! [illegible] మొహాన్ని [illegible] [illegible] లేదు. తను రాజద్రోహం చేసేడా? [illegible]! [illegible]! [illegible] [illegible] [illegible]! [illegible] [illegible] [illegible] [illegible] [illegible]వేషియా! [illegible] చేసేడు, [illegible] చెయ్యగలడూ? ఇంతకూ, రాజకీయా[illegible] [illegible] కలగజేసుకోలేదే? ఖద్దరేసుకున్నాడూ— [illegible]! [illegible] వేసుకోకుండా తన [illegible] [illegible] [illegible]. అంతే, [illegible] రాజద్రోహం యెక్కడా!

"[illegible]! పోదాం [illegible]." అని [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] గడువులేదు. [illegible] వెంట పోవాలసిందే. టేబిలు మీదవీ, డ్రాయర్లలోవీ ఒక గంపెడు చిత్తు పోగుచేసి జేబులు నింపు[illegible] ఇన్స్పెక్టరు. కొన్ని పుస్తకాలూ, [illegible] కూడా [illegible]. [illegible] మేడ మెట్లు దిగ పోయేరు. [illegible]కుటుంబం ([illegible], [illegible] [illegible]) [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఇన్స్పెక్టరు [illegible] [illegible] [illegible] [illegible]న్నాడు.

[illegible] "[illegible]" [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] ప్రఖ్యాతులైన [illegible] [illegible]లో [illegible] అక్షరాల్లో అన్ని పత్రిక[illegible] [illegible]. కొన్ని [illegible] [illegible], దేశద్రోహి అనీ, సంపాదకీయంలో [illegible] సంబరం చేయి. [illegible] యెన్నడూ [illegible] జీవితసంగ్రహం పేపర్లలో చిత్రంగట్టి ప్రకటించేరు. "[illegible] [illegible]న్నాడని అనుకుంటూ [illegible] [illegible], ఉద్దండపిండం" అని [illegible] పేరన్నదూ వినని తగుమనుషులు సిటీక్లబ్బుల్లో చెప్పకోవడం ఆరంభించేరు. "నే నూ[illegible] [illegible] మేట్సు మేనండీ. నాకు చెప్పారేమిటి అతనిసంగతి? ఎప్పుడో ఉబుకుతాడని నేను మొదట్నుంచీ అనుకుంటూనే వున్నా" నని ఒక ప్రాక్టీసులేని [illegible] ([illegible] పత్రికకు చందాయేనా యిచ్చివుండ[illegible]) —ఇలాగ [illegible] కీర్తి కాంతులొక్కసారిగా విరజిమ్మకు పోయేయి నాలుగుదెసలా! అది కారణంగా, [illegible] తాలూకు ప[illegible] [illegible] ఆఫీసు మీద ప్రజలంతా విరగబడిపోయేరు కాపీలకోసాన్ని. ఏమిటి చెప్మా ఇతనురాసిన రాజద్రోహం? ఈ వెంటనే సంపాదిం

చుకోకపోతే, ఉన్న ప్రసులేవో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటారు!'' సంపాదకీయములేనా సంగ్రహించాలని, ప్రజలంతా పాతకాపీలు సైతం కొనుక్కుపోయేరు.

నాలుగు రోజులనాడు మేజిస్ట్రేటుకి చేరీ కాంపౌండంతటా ప్రజలు నిండిపోయేరు. ఆవేళ శర్మ గారి కేసు విచారణ. ఇద్దరు పోలీసు వాళ్ళు శర్మనితోడ్కొని వచ్చి కోర్టుహాలులో ప్రత్యేకంగా నిలబెట్టేరు. అతని ముఖం కొంచెం వాడుకునం వచ్చినకొద్దీ ఘండిదాన్ని త్యాగమూర్తియొక్క తేజం స్ఫురింపజేస్తోంది. కటకటాలుకట్టిన గుడిమీద న్యాయమూర్తి బహుతీక్ష్ణదృష్టితో యేదో పరిశీలిస్తున్నాడు. అతని పాదసన్నిధనే కెంచి గుమస్తా నిల్చుని చెవిని కలం పెట్టుకుని [illegible] లకు సిద్ధిస్తున్నాడు. కోర్టు వారి కార్యం ఏ చేతనిండా పని వున్నట్టుంది. కాను బెంచీ చుట్టూ న్యాయవాదులంతా పుస్తకాలూ కాగితాల కట్టల్లో [illegible] [illegible] గా [illegible]. [illegible] ప్లీడర్లు [illegible] [illegible] లను చాటుగా చేతులందుచ్చి, వాటిని కనుబొమ్మలతోనే కనుగుంటున్నారు.

కొన్ని [illegible] దాయిలైన పిమ్మట శర్మ గారి కేసు [illegible]. ప్రభుత్వపక్షపు వకీలు లేచి, శర్మ అనే యితడు కేవలం రాజద్రోహ పూరిత కథలు వ్రాస్తున్నాడనీ, ప్రజాహృదయంలో ప్రభుత్వద్వేషం కలిగించడానికే ఆ కథలు వ్రాసినాడనీ, ప్రకటించినాడనీ, చెప్పి [illegible] [illegible] పుస్తకాలను కోర్టువారి దాఖలు చేసెను, "కోర్టువారి సలహైతే, ఇతడు పరోక్షంగా రాజద్రోహానికి సహాయపడుచున్నాడు కావడమే కాకుండా, కేవలం [illegible] బుజువుపర్చె ఒక ఉత్తరం అతని స్వహస్తాక్షరితో వున్నది ప్రవర్తిస్తోంది" అంటూ [illegible] [illegible] [illegible]. మేజిస్ట్రేటు ఆ ఉత్తరం పుచ్చుకుని ముద్దాయికి చదివి వినిపించేడు:—

"—స్టోక్సు కంపెనీవారు [illegible] తూటాలూ తయారుచేసి నష్టపెడ్తారు—వారి యేజెంటు నా ప్రియమిత్రుడు. మన దేశానికి—" అంటూ కాగితము మీదా నడుమను యీ అక్షరాలు కనుపిస్తున్నాయి. తక్కిన కాగితమంతటా సిరా ఒలికిపోయి నల్లని మరకైవుంది.

శర్మ పక్షాన వాదించడానికి ఫీజు లేని ఒక స్వయంసేవకీలు నిలబడి లేచేడు:—

"కోర్టువారు ఇతను రాసిన కథలన్నీ చిత్తగించవచ్చు. అవి ప్రజారంజకంగా వుండే ధోరణిలో హాస్యరసంగా వ్రాసినవని చదివితే తెలుస్తుంది. ఇచ్చేకొండి ఉద్యోగాలు సంపాదించడం, కథకార్ల అమ్మాయిలు అందరిని త్యాగకారంగా చూపడం, [illegible] గారి కుమారుడు అసలు వివాహానికే అంగీకరించక పోవడం, ఇత్యాదిగా లోకజ్ఞాని పోతూవుంటాయి, ఇతని కథలు. అలాంటి వన్నీ అమ్ముడుపోవడానికి కర్తవ్యమైనవే కాని మరేం లేదు. వాట్లో రాజద్రోహపు అంతఃకరణ వున్నదనడం అజ్ఞానజన్యం.

అని చెప్పుకొట్టి తన తరఫున సాక్ష్యం కోసం ఒక ఉత్తరం చూపేటందుకు మేజిస్ట్రేటుగారి అభ్యాయిని పరీక్ష చెయ్యమనికోరేడు. మేజిస్ట్రేటు కేమీ అర్థంకాలేదు. తనకుమారుడు కోర్టుబెలపల సిగరెట్టుకాలుస్తూ దూరంగా నుంచున్నాడు. అప్పుడతణ్ణి పిలిపించి బోనెక్కించేరు. గవర్నమెంటు వకీలు క్రాసుచేస్తానన్నాడు.

"మీరు మేజిస్ట్రేటు గారి అబ్బాయిలా ?"

"కాను"

"వయస్సు"

"[illegible]."

"ఈ ఖైదీని—శర్మని—మీ రెఱుగుదురా ?"

"తెలుసు"

"ఎట్లాగ ?"

"నాకు వేటయందు చాలా సరదా. నాన్న గారే నాకొక రైఫిల్ కొని యిచ్చేరు. ఒకసారి యీశర్మ గారి పేపర్లో—"స్టోక్సు" కంపెనీవారి ప్రకటన, రేట్లూ, మాచినట్లు [illegible], యీయన పేర వుత్తరం రాశాను ఆకంపెనీ విలాసము తెలియదన్నుని. దానికి వెంటనే యీయన జవాబు వ్రాశారు కూడాను."

"ఏనాళ్ళక్రిందట ?"

"[illegible], నిన్న రాత్రి వచ్చిందంటే: నాన్న గారి [illegible] జవాబు వచ్చేడు. ఇదిగో, చూడండి."

ఆ ఉత్తరం చూచేసరికి, మేజిస్ట్రేటుకి అవగాహనైపోయింది. దాని చిత్తుప్రతి పోలీసువారికి దొరకడం, శర్మ పీకలమీదికి తెచ్చింది!

వెంటనే శర్మని విడుదలచేసేరు. ద్వారం వెలపలికి వచ్చేసరికి "శర్మ గారికీ జై" అని గొల్లుచేసింది. ప్రజల్లో పడేసరికి, అతి పెందరకీ కనపడాలని కుతూహలంతో ఇద్దరు మనుషులమాంతంగా అతన్ని [illegible] గాలిలోకి యెత్తేరు బుజాలమీద నిలబెట్టుకుందామని!

* * * *

ఆలోచిస్తూ కుర్చీలో నిద్రించిన శర్మ ముచ్చెమటలూ పోసిపోయి మెలకువ గన్నాడు. వెలుపలవరాండాలో నిద్రిస్తూన్న అతని భార్య చటుక్కున తెలివివచ్చి గదిలో ప్రవేశించి, "లాంతరేదీ?" అని అడిగింది. స్వప్న సీమలో ఇంకా ఓకాలు పెట్టుగునే శర్మ "ఇక స్పీక్ రేన్ ?" అన్నాడు. టేబిలుమీద వున్న లాంతరు, శర్మ గుంజాటనంలో కాలుతగిలి నేలపడి గుడుగుడుప్రాణంతో ఆరుతూ మండుతూ వుంది.

"అయ్యో, లాంతరు తన్నేసేరేమిటి? ఏంజేస్తున్నారూ?"

"కథ వ్రాద్దామని ఆలోచిస్తున్నానే"

"బాగుంది; సలహరింతమాని తెలివితెచ్చుకోండి. అగ్గిపెట్టె యెక్కడుంచేరు, యీలాంతరు వెలిగించాలి"

శర్మ భార్య లాంతరు వెలిగించి కళ్లు నులుముకుంటూ, "యేది, యెలాగ మొదలెట్టేరో కథ చూదాం" అంటూ టేబిలుమీద క్లిప్పుతోవున్న కాగితా లందుకుంది.

"ఇదేమిటండీ, బుడ్డెడు సిరా యిందిమీద తన్నేసేరు; యేం రాసేరో ఒకాక్షరం కనపడ్లేదు."

"నిజం ? నా కదే కలొచ్చింది సుమీ."

"దుష్టకల కాదుగద !"

"జెల్లోపడి దేశభక్తులయేను."

"పోన్లెండి. మీ కుతూహలం కలలోనైనా తీరిందే."

"కలల్లోనూ కథల్లోనూ తీగడాని కేముందీ ?"

"చివరకి కథ వ్రాయడం మానుకుని కలలుగంటున్నారా !"

"అదే— తెల్లవారేసరికి రాయాలి. యేం రాయనా అని చూస్తున్నాను—అప్పుడే ఒంటిగంటైంది."

"కష్టపడి కనుక్కున్న కల గాలికి పోనియ్యాడమేం ? అదే సూర్చుని రాసేసి పడుకోండి."

"దేశాభిమాన—కిరణోషుమంత్రీ—బాగా చెప్పేవు !"

తెలుగు డ్రిల్లు *

చిలుకుముక్కి కామేశ్వరరావు బి. ఏ. బి. ఇడి.

'తెలుగుడ్రిల్లు' అను పేరుగల పుస్తకం క్రీ. శ. ౧౮౩౯ లో ప్రకటించబడింది—అంటే ఇప్పటికి సుమారు నూరుసంవత్సరాలకిందట ప్రచురించబడిన్న మాట. ఇది డెమ్మీ సైజున ౧౦౭ పుటల పుస్తకం. ఫెదర్ వెయిట్ కాగితాలు. తోలు బైండు. ఈపుస్తకం మూడు భాగాలు చేసి పుటలుగల సంచికలుగా మొదట ప్రకటించబడింది. తర్వాత ఆసంచికలన్నీ కలిపి సెక్షను బైండు చెయ్యబడ్డాయి. చందాదారులకు ఈపుస్తకం వెల ౧౧–౮–౦, ఇతరులకు ౧౪–౦–౦, ఆకాలంలో అనేక కారణాలవల్ల పుస్తకాలు ఎక్కువ ఖరీదుగా వుండేవి.

'తెలుగుడ్రిల్లు' రాజమహేంద్రవరం కాపురస్థులైన వైద్యవిద్వాన్ శ్రీ సీతారామయ్యగారిదగ్గిర వుంది. వారి స్నేహితులైన శ్రీశ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు దాన్ని చూడడానికని తీసుకువచ్చారు. శ్రీ శాస్త్రిగారిదగ్గిరనుంచి నేను తీసుకుని దానిలోని సంగతులు తెలియ చేస్తున్నాను.

'తెలుగుడ్రిల్లు' రచించినాయన పేరు అయ్యన్న. అయ్యన్న యింటిపేరు పుస్తకంలో యెక్కడా చెప్పలేదు. కాని అయ్యన్న వంశంవారే సీతారామయ్యగారు. అందుచేత అయ్యన్న యింటిపేరు ఎర్రావారన్నమాట. ఇతను మెరకవీధి తెలగాకులస్థుడు.

అయ్యన్న సైనికోద్యోగి. బిరుదులతో కూడా అతని పూర్తిపేరు సుబేదారు మేజరుసర్దార్ బహదూర్ అయ్యన్న.

'తెలుగుడ్రిల్లు'ను అయ్యన్న రచించడానికి కారణ మేమిటంటే 'యుద్ధబాహ్యమైన చట్టముల తర్జుమా' (పుట i) అవసరమొచ్చింది. ఏమంటే, అప్పటివరకూ అమలులో వున్న సైనిక పద్ధతులు మార్చి వెయ్యబడి కొత్తపద్ధతులు యేర్పరచబడ్డాయి. ఆపద్ధతులు సైనికుల కందరికీ తెలియజెయ్యవలసివుంది. ఈకొత్త చట్టం మొదట హిందూస్థానీలోకి అనువదించబడింది. ఈ 'యిందుస్థానీశబ్దములు తెలగాలకు ప్రకటముగా గోచరము కావు' (పు. ౮.) ఈవిషయం తెలుసుకొని మేజర్ జాన్ కిల్విలాండు ఆజ్ఞప్రకారం యెడ్వర్డు క్లాటర్ ఐక్కపోరు ౮–౩–౧౮౩౬ నాడు అయ్యన్నను పిలిచి డ్రిల్లును తెలుగులోకి అనువదించవలసిందని ఆనతిచ్చాడు. అందుచేత అయ్యన్న హిందూస్థానీ అనువాదాన్ని తీసుకొని 'యిందూస్థానీశబ్దాలను ఆంధ్రభాషను నిర్మించాడు'. కాని అయ్యన్న మరొకచోట 'యింగిలీజుశబ్దములకు హిందుస్థానీశబ్దములను కల్పనచేసినాను' అన్నాడు. (పు. ౮.) అని అర్థమేమిటంటే, సైనిక పారిభాషికపదాలన్నీ యింగ్లీషులో వున్నాయి. వాటిలో కొన్నిటికి హిందూస్థానీమాటలు కల్పనచేశాడన్నమాట. అంతేగాని ఈపుస్తకం ఇంగ్లీషులోంచి తెలుగు చేశాడని అర్థంకాదు. ఇంగ్లీషు పారిభాషికపదాలకు వ్యాఖ్యకూడా రాశాడు.

తెలుగుడ్రిల్లుకు చిన్న ఇంగ్లీషుపీఠిక వుంది. అది యెవరు రాశారో మనకు తెలియదు. కాని దాంట్లో అయ్యన్న యీపుస్తకరచనలో ఎంత శ్రమపడ్డాడో తెలుస్తూంది: 'ఉద్యోగంలో వుంటూనే ఈ అనువాదం చెయ్యబడింది. పనిలేని నాలుగుఘడియలూ—యీ దేశపు శీతోష్ణస్థితిని బట్టి యీ స్వల్ప విశ్రాంతి తీసుకోవలసిన సమయం—యీ తర్జుమాకోసమే వినియోగించబడ్డాయి.' ఈమోస్తరుగా యెంతో కష్టపడి అయ్యన్న యీ తెలుగుడ్రిల్లును రాశాడు.

ఈపుస్తకం ప్రత్యేకంగా బ్రిటిష్ సైన్యంలోని తెలుగుసిపాయిల కోసం రాయబడింది. దానికి కారణం గ్రంథకర్త యిలా చెబుతున్నాడు. 'యింగిలీజువారి యొక్క—శబ్దములు కొన్ని కొన్ని బోధపడక పోతవిగినక్కా యేయొక్క—పనిలోనున్న ఆటంకం చేస్తూవుంటారు మరన్ని వెనక ముందూ అవుతూవుంటారు. అందున గురించి కొన్ని శబ్దములు హస్తమువల్ల సంగ్రహించినది మనహృదయమందు చరిస్తూవుండదు చేతను యిందువల్ల యింగిలీజువారి యొక్క— శబ్దములకు యిందు స్థానీశబ్దములు కల్పనచేసి యేయొక్క—పనికి అక్కపడి నఖవంటి శబ్దములు లిఖియింపనైనది. మనస్సులో యిదిన్నీ తోచబడినది యేమంటే. పుడ్డుశబ్దముల అభ్యాసము యీవంతులో యిక్కడ వాడిక లేనందుచేత నడువడిగా యెల్లప్పుడు శిపాయీలు తేమలో తెమకు తెలుగు అదేటపువంటి భాషలో నిర్మించనైనది' (పు ౨.) 'నడువడిగా యెల్లప్పుడు శిపాయిలు తమకు అదేటపువంటి భాషలో' అంటే అర్థమేమిటంటే, సిపాయిలు అలవాటు ప్రకారం యింగ్లీషుమాటలను వుచ్చరించే వుచ్చారణలోనే యీపుస్తకంలో ఇంగ్లీషుముక్క—

---

* ఈవ్యాసం ౧౯౩౪ లో రచింపబడింది—కా. కా.

లు రాయబడ్డాయి. అంతకంటే తేలుగా రాస్తే యీయింగ్లీషుమ [illegible] కై నిఘంటువులను [illegible]. కూడా :—'బ్రేక్ మార్కు' అనడానికి 'నిలుపుమార్కు' అనీ, 'పుకట్' అనడానికి 'పుస్తకం' అనీ, 'సెంటర్'ను సంటర్ అనీ. ఈవో [illegible] అనేక ఇంగ్లీషుమాటలు రాయబడ్డాయి.

తెలుగు డిక్షనరీ వ్యావహారిక భాషలో వుంది. ఆకాలంలో యేవచన పుస్తకము కూడా వ్యావహారికంలో వుండేది. ఈయన్ని యాత్ర, [illegible] [illegible] పుస్తకాలు. [illegible] పుస్తకాలూ కూడా [illegible] గ్రంథకర్తలో [illegible] మళ్ళీ [illegible] నాలుగైదేళ్ళ నుంచి [illegible] పుస్తకాలలో కూడా [illegible] వ్యావహారికం [illegible] తూంది. అందుకే సామాన్యులలో కూడా వ్యావహారికం మళ్ళీ ప్రవేశిస్తూ వున్నమాట.

తెలుగు డిక్షనరీ వ్యావహారికంలో వుందన్నాను. [illegible] వ్యావహారికంలో [illegible]. అప్పటికే [illegible] ప్రకారం కొన్నికొన్ని గ్రామ్యపదాలు వచ్చాయి. ఈ [illegible] వ్యావహారం [illegible] తప్పని చెప్పక తప్పదు. ఎందుచేతంటే గ్రంథ [illegible] భాష ఒక్క [illegible] భాషే. [illegible] వైనది.

ఈ పుస్తకంలో [illegible], యువనంచే పదములూ మొద [illegible]. అసలు ఈపుస్తకం యొక్క శాస్త్రం. [illegible] దీంట్లో [illegible] మాటలే [illegible]. [illegible] పుస్తకం [illegible] ఇంగ్లీషుమాటలే. [illegible] భాష [illegible]. ఈపుస్తకంలో [illegible] [illegible]. [illegible]: ఈపుస్తకం [illegible] [illegible] భాషలో [illegible] [illegible] ఇంగ్లీషు [illegible].

[illegible] డిక్షనరీలో [illegible]. [illegible] [illegible] వుండేవి. [illegible] [illegible]. [illegible]. [illegible] ఒక [illegible] [illegible] నేరే [illegible].

[illegible] తెలుగు [illegible]. [illegible].

ఈ తెలుగు డిక్షనరీ ఇప్పుడు మనకి అక్కరలేకపోయినా తెలుగు తెలుసు కోడానికి [illegible]. [illegible] లో అప్పటికీ ఇప్పటికీ [illegible] దీనివల్ల తెలుసుకోవచ్చు.

ఈ 'తెలుగు డిక్షనరీ' పుస్తకం తెలుగులో కొనిన [illegible]. ఈ గ్రంథం యొక్క ప్రతి [illegible] ఎక్కడావున్నట్టు [illegible]. ఆంధ్ర వాఙ్మయానికి [illegible] ఈపుస్తకం [illegible]. [illegible] లో 'తెలుగు డిక్షనరీ' ఒక్క ఎర్రా సీతారామయ్యాగారి దగ్గరవుండిపోయింది. ఆంధ్రదేశానికి లాభంకాదు. వాఙ్మయపరిశోధకుల కందరికీలాభకరంగా వుండాలంటే అది గౌతమీగ్రంథాలయంలో వుండాలి. కనక శ్రీసీతారామయ్యాగారు ఈపుస్తకాన్ని గౌతమీగ్రంథాలయంలో జాగ్రత్త పెట్టి ఆంధ్రవాఙ్మయానికి లాభం చేస్తారని నమ్ముతున్నాను. ఈ పుస్తకం పోయిందంటే పోయినట్టే కనక దీనికి ప్రతులు తీయించి జాగ్రత్త పెట్టవలసిన అవసరం కూడా ఎంతేనా వుంది.

'తెలుగు డిక్షనరీ'లోని కొన్నిభాగాలు [illegible] కోసమని [illegible].

[illegible]—[illegible]

జమానులు పిడిగా యెప్పుడూ వుంటారో అప్పుడు [illegible] అడుగు [illegible] కాని కలిసి యెప్పుడువుంటారో అప్పుడు యేదొక్క [illegible] యొక్క కాలును రెండోవానియొక్క కాలు దాకా [illegible]—యెప్పుడెప్పుడు యెక్కడైనా భూమి యెత్తుపల్లంవుంటే మోకాలు సందేహము లేకుండా [illegible]— అక్కడ [illegible].

౧౨ మాసాలు.

౧౩ [illegible] మాచు

[illegible] [illegible] ఆడును.

[illegible] యొక్క [illegible] ముప్పయి [illegible] [illegible] నూటయాభై అడుగులు. [illegible]—తలమీద [illegible]—[illegible] భుజములు [illegible]—మోకాలు కొంచెము [illegible]—కాలు యొక్క [illegible] భూమిమీద [illegible]. [illegible] కొంచెము [illegible]. [illegible] తోతో [illegible]—[illegible] కోవలెను. [illegible] [illegible] [illegible] యొక్క [illegible] పాదాలయందు [illegible]. పట్టె మాను యొక్క [illegible] యెల్లప్పుడు [illegible] [illegible]—[illegible] తో [illegible] మాచు [illegible] కాని [illegible]—[illegible] మారు [illegible] యొక్క [illegible] దొరుకును.

[illegible].

[illegible] జమానులను [illegible] [illegible]— [illegible] వైపులయందును [illegible] జమానువుంచవలెను. [illegible] మానును [illegible] [illegible] వుండేలాగున [illegible]—యేయొక్క జమాను యెప్పుడు [illegible] చుంటాడో అప్పుడు తనయొక్క నడిలేక యెడమచేయియొక్క జమానుయొక్క [illegible]... మోచేతితో మోచెయ్యి తగిలివుం [illegible] కాని మోచెయ్యి తనయొక్క పక్కతో తగిలివుంచవలెను చేయియొక్క వేళ్లు [illegible] రెండో వేలితో కలిసి [illegible] వలెను—[illegible] కొద్దిగా [illegible] తిరిగి వుండేలాగు [illegible] మాంసము [illegible] యొక్క కుట్టుకు కొద్దిగా [illegible] వుంచవలెను— మరిన్ని జాగ్రత చెయ్యవలిసినది యేమంటే—జమానులు వకరితో వకరు మిక్కిలి దగ్గిర కాకూడదు."

వ్యాఖ్యానములు

మళ్లీ రెడ్డిగారా?

ఆంధ్రయూనివర్సిటీ సెనేటు సభ్యులలో కొందరు, కాళీపడిన వైస్ ఛాన్సెలరుపదవికి, కట్టమంచి. రామలింగారెడ్డిగారిని పిలుస్తున్నారనీ, రెడ్డిగారు ఉన్ముఖులై ఉన్నారనీ గాలికబురు.

ఒక విధంగా చూస్తే యిది చాలా ధర్మంగానే ఉన్నది.

ఏమంటే?

రెడ్డిగారి పాండిత్యం యోగ్యతాపత్రాలకు అతీత మయినది.

మైసూరి విద్యాశాఖలో పెద్ద ఉద్యోగాలు నిర్వహించి ఉన్నారు కనక వారి శక్తిసామర్థ్యాలను పరిశోధన చెయ్యవలసిన అవసరం యేమీ లేదు.

పైగా, వారు, చాలా కాలం, ఈఆంధ్రయూనివర్సిటీలోనే—వైస్‌ఛాన్సెలరుగానే పనిచేసి ఉండడంవల్ల, ఇప్పుడు వారిని పిలుస్తూ ఉన్న సెనేటుసభ్యులలో కొందరికి, రెడ్డిగారిలో, యీపదవి నిర్వహించడానికి తగిన విశిష్టత కనపడి ఉండవచ్చు.

కాని—రెడ్డిగారి వైస్‌ఛాన్సెలరుజీవితం అకొద్దిమందికి మాత్రమే తెలిసినది కాదు.

అది ఒకొక్కప్పుడు కొంత లెక్కినది. నిజమే; కాని ఒకొక్కప్పుడు లోయలలోకి దిగినది.

అది మొదట్నుంచి చివరిదాకా వడిదుడుకులతో నిండి పోయి ఉన్నది.

నిజం చెప్పవలసివస్తే వారి హయాములోనే—వారి హయాము వల్లనే ఆంధ్రయూనివర్సిటీ, ఆంధ్రజాతిని ఛిన్నాభిన్నాలు చేసివేసింది.

మరిన్నీ, వారి హయాములోనే ఆంధ్రయూనివర్సిటీకే చెందవలసిన—కోరి వచ్చిన దవాగం లక్ష్మీనారాయణగారి భూరివిరాళం వెనక్కిపోయింది.

రెడ్డిగారి స్కీములే కొన్ని యిప్పుడు ఫలోన్ముఖా లయి ఉన్నాయంటే కావచ్చు; కాని మళ్లీ వారిని తీసుకురావడానికి అది సరియైన కారణం కాదు. ఏమంటే? అధికారి మారిన ప్రతీసందర్భంలోనూ ఇది ఎంతో కొంత ఉండనే ఉంటుంది.

అదికాలంలో, రెడ్డిగారు ఆంధ్రయూనివర్సిటీని విడిచిపెట్టడానికి ఆలా పైన కారణం యేర్పడలేదు.

విడిచిపెడుతూ, వారు, అందుకు కలిగిందన్న కారణం సరియైనది కానే కాదు.

అదే సరి అయినదయి ఉంటే, కాంగ్రెస్సువారు మళ్లీ కౌన్సిల్లలో ప్రవేశిస్తున్నామని భేరీ మోయించే దాకా రెడ్డిగారిని పద్మప్రభాసలో ఏకాంతవాసం చెయ్యనిచ్చి ఉండకేపోవును.

అసలు, ఏదో ఒక సంస్థను—ఒక ఉద్యమాన్ని అంటిపెట్టుకుని ఉండే పరమావధిని చేర్చే లక్షణాలు వారిలో కనపడవు.

మైసూరి విద్యాశాఖను విడిచిపెట్టినప్పుడు కూడా వారు ఇందుకు ఉదాహరణంగానే ప్రవర్తించారు.

ఇంతెందుకూ?

మైసూరిలో పెద్ద పదవులు అనుభవించిన వారు—మంత్రాంగం నిర్వహించా లన్న ఉబలాటంతో కాంగ్రెస్సులో చేరిన వారు—ఒకప్పుడు చాలా పెద్ద దనే చెప్పదగినంత కాలం, పదమూడు జిల్లాలకు ఏకైకసంస్థ అయిన ఆంధ్రయూనివర్సిటీకి వైస్‌ఛాన్సెలరుగానే ఉండిన వారు ఒక చిన్న జిల్లాబోర్డు అధ్యక్షతకు చేతులు చాపే రంటే చెప్పవలసిన దేమి ఉన్నదీ?

పాండిత్యాన్ని ఒట్టీ, శక్తిసామర్థ్యాలను ఒట్టీ మాట్లాడవలసివస్తే రెడ్డిగారు, అసెంబ్లీ యెన్నికలలో పోటీచెయ్యతగ్గవారు. కాని మంత్రిపదవి వారిని మద్రాసుకౌన్సిలుకని లాగివేసింది. ఇప్పుడు వారు దానికి తగిన సరంజాం అంతా చేసుకుంటున్నారు. కాంగ్రెస్సు "సరదాపురుషు"లకు లొంగిపోయి మంత్రిపదవీ స్వీకారానికి తల ఊపడమే వస్తే రెడ్డిగారు తప్పకుండా మంత్రే అవుతారు. ఏమీ, ఎవరికీ సందేహంలేదు; కాని యిలాంటి స్థితిలో, వారు ఇదంతా కాదని మళ్లీ వైస్‌ఛాన్సెలరుపదవికి సిద్ధపడితే ఇక చెప్పడానికిన్నీ ఏమి ఉంటుందీ?

ఇది యిలా ఉండగా:

ఆంధ్రయూనివర్సిటీ యిప్పుడు చాలా బీదస్థితిలో ఉన్నది.

అది మనజాతికి తగినంత మేలుకువ కలిగించా లంటే మొదట ధనం పుష్కలంగా ఉండాలి.

తెనుగువారిలో పెద్దపెద్ద విరాళా లివ్వతగినవా రెవరూ కనపడడం లేదు.

నచ్చచెప్పి దొరతనంవారి దగ్గరనుంచే పెద్దపెద్ద గ్రాంటులు కొట్టుకురావాలి గాని మరో దారి లేదు.

ఇంతే కాక:

విశాఖపట్నం మెడికల్ కాలేజీడిగ్రీలను ఇతరయూనివర్సిటీలవా రెవరూ అంగీకరించడం లేదు. అకళాశాలకు పరపతి కలిగించాలంటే, అది కూడా దొరతనంవారి తోడ్పాటు లేనిదే నెరవేరదు.

అనేక కారణాలవల్ల దొరతనంమీద ప్రాతికూల్యం వహించి ఉన్న రామలింగారెడ్డిగారిని వైస్‌ఛాన్సెలరుగా తెచ్చుకుంటే యీ పనులు సానుకూలపడతాయా?

ఆంధ్రయూనివర్సిటీ ఏర్పడ్డ తరవాత మనకు చెప్పుకోతగిన ఫల మేదీ కలగకపోయినా, మనవారిలో అనేకులకు సెనేటు, సిండికేటు వ్యవహారాలలో మంచి అనుభవం యేర్పడ్డది. వారిలో అనేకులు ఉన్నతాశయాలు కలవారున్నారు. జాతికి నవీనవిజ్ఞానం కలిగించే స్కీములు ఆలోచించి, వాటిని విద్యావిధానంలో ప్రవేశపెట్టించడానికి దృఢనిశ్చయులైనవారు కూడా కొందరున్నారు. ఇప్పటి

ఉప్పు రాజకీయాల్లో రెడ్డిగారికి తీవ్రప్రాతికూల్యం వహించినవారు కూడా కొందరున్నారు. మొత్తంమీద, ఇప్పటి, ఇకముందటి సెనేటుసిండికేటుసభ్యులు మునపటిలాగ వాక్చాతుర్యంవల్ల సులభంగా లొంగిపోయే స్థితిలో ఉండరు. నిజానికి, రెడ్డిగారు మంచి విమర్శకులే. మంచి వక్తలే. అయితే కాంగ్రెసువంటి ప్రజాసంస్థలలోనూ, శాసనసభలవంటి ప్రభుత్వసంస్థలలోనూ ఒక పక్షాన్ని సమర్థిస్తూ ఒక పక్షంమీద దండెత్తగలరే గాని, రెడ్డిగారు, అన్ని పక్షాలకూ, అన్ని వర్గాలకూ అతీతులై ఉండి, అందరినీ ఒక్క తాటిమీదకి తెచ్చి, అందరి దీక్షలనూ ఏకముఖంచేసి, అందరి శక్తులనూ కేంద్రీకరించి ఒక ప్రయోజనం సాధించగలుగుతారని చెప్పడానికి వారి గత దీర్ఘ జీవితంలో స్ఫుటమైన సన్నివేశాలేమీ కనపడవు. లేవున్ను.

యూనివర్సిటీవంటి పెద్ద సంస్థలో చెప్పుకోతగ్గ ఫలితాలు కలిగించాలంటే, అది, రోజుల్లో సాధ్యపడేది కాదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసందర్భంలోనూ కొత్త వైస్‌ఛాన్సెలరును తీసుకువచ్చి కూచోపెడితే, ఆ పెద్దమనిషి యెంత సమర్థుడయినా ఏమీ చెయ్యలేడు. అంచేత, సెనేటు సభ్యులు, ఇప్పుడు "మళ్లీ ఒక ఛాన్సు ఇచ్చి చూద్దాం"మని కాలం విలువ తెలుసుకోకుండా పరీక్షలు చేస్తూ కూర్చోడానికి వల్లకాదు.

ఇదివరకే జరగవలసిన పనీ, కలగవలసిన ఫలితాలూ పూర్తిగా నిలిచిపోయి ఉన్నాయి.

రెడ్డిగారి యెడల ప్రబలవిశ్వాసం కలిగి ఉన్న సెనేటుసభ్యులు–రెడ్డిగారిని ఆహ్వానిస్తూ ఉన్న సెనేటుసభ్యులు—రెడ్డిగారిని బలపరచతలచి ఉన్న సెనేటుసభ్యులు ఈసంగతులు ఏమేనా యోచించారా!

"హిందీమహాజనులు" ట

పదహారేళ్లు వయస్సు రాని తెనుగువారిని హిందీపరీక్షలకు రానీయకూడదంటూ, ఓగుగంటి వేంకటకృష్ణయ్య బి. ఏ. బి. ఎల్ గారు నెల్లూరుమండలద్వితీయహిందీమహాజనసభలో ఒక ప్రస్తావం ప్రతిపాదించారు.

ఆసందర్భంలో వారిలా ప్రసంగించారు.

"౧౬ ఏండ్లలోపల బాలురు ఇంగ్లీషుపరీక్షలకు హాజరగుటలేదా? బి. ఏ. బి. ఎల్ ను చదివినంత మాత్రమున తీర్మానము ఉపపాదించినవారు ఆంధ్రమున సంస్కృతమున పాండిత్యము సంపాదించలేదా? పదహారు ఏండ్లకు లోపల నే హిందీపరీక్షకును హాజరు కాగూడదని యేల అనగా మొదట ఆంగ్లభాషను చదివి, తరవాత తెలుగు చదివినవారి పాండిత్యము అందరికిని తెల్లముగానే యున్నది. మేము ఇంగ్లీషువలన అట్టి హానిని పొందినవారము కావుననే ఈ తీర్మానము పెట్టవలసివచ్చినది. మాతృభాష నేర్వక మునుపే ఆంగ్లభాష నేర్పినను, హిందీ నేర్పినను తెలుగుబాలురకు కలుగు హాని ఒకటియే. ఇంగ్లీషు ప్రత్యక్షశత్రువయిన, హిందీ ప్రచ్ఛన్నముగ పనిచేయుచున్నది.........ఆంధ్రరాష్ట్రము సాధించుకొనలేక పోయితిమి. తెలుగుసంగీతము చేతులార రూపుమాపితిమి. కొనకు తెనుగు (నాట్య) కళాపరిషత్తులో హిందీనాటకము ఆడితిమి. ఈ వ్యామోహములో మనము ఏమి చేయము? కనుక మాభయము అకారణము కాదు. బాలురకు పదునారేండ్లలోపున ఆంధ్రాభిమానము కొంతేని కుదురుకొనునని మా ఆస"

వేంకటకృష్ణయ్యగారి ప్రయత్నం నిష్ఫలం అయిపోయింది.

ఇరవై అయిదుగురు మాత్రమే వారి ప్రస్తావాన్ని బలపరచగా ముప్ఫయిమందికి పైగా దాన్నెదిర్చారు.

ప్రస్తావం ఓడిపోయింది.

ధర్మమే.

"నేను" "నాది" అనే భావా లున్నవారికి ఇంత వివరంగా చెప్పనే అక్కరలేదు. అది లేనివారికి ఇంతకాదెంత చెప్పినా లాభం ఉండదు.

అసలు, వెంకటకృష్ణయ్యగారైనా మొగమోటపడకుండా ఉండలేకపోయారు. ఏమంటే? హిందీవిషయంలో పదహారేళ్ల హద్దనగా యేమిటి? పదహారేళ్లవరకే కాదు యాభైయేళ్లు దాటినా అక్షరజ్ఞానమేనా లేనివారే మనలో ఎక్కువ. వేంకటకృష్ణయ్యగారు, వారంతా హిందీ నేర్చుకోడానికి అంగీకరిస్తారా?

తన మాతృభాషను తగినంతవరకూ నేర్చుకోని ఆంధ్రుడు మరే భాషా నేర్చుకోగూడదు. ఇప్పుడు మన విద్యావిధానం దీనికి తల్లకిందులుగా లేదా అంటే పోరాడదాము రండి. ఇంగ్లీషు తప్పించడానికి బదులు హిందీని గూడా మన పిల్లలకు నూరిపోయడం చాలా అవివేకం.

తన భాష రాని తెనుగువాడు సామాన్యభాషతో నిర్వహించవలసిన ఘనకార్యాలేమిటీ?

ఇది దక్షిణభాగతహిందీప్రచారసభవారికి తెలుసు. అయితే వారి ప్రయత్నం తెనుగుభాషను చంపేసి దాని స్థానంలో హిందీని ప్రవేశపెట్టడమే కనక వారు పదహారేళ్ల హద్దు కూడా అంగీకరించరు. వారి తాబేదారులూ, వారి బోధలు విని అదే ప్రసాదమని మురిసిపోయేవారూ అసలే అంగీకరించరు. ఇలాంటి స్థితిలో వేంకటకృష్ణయ్యగారి ప్రస్తావం ఓడిపోవడం ఆశ్చర్యకరం కాదు.

ఇది గమనించారా? ఈజరిగినది "నెల్లూరుమండలహిందీ మహాజన సభ" ట.

ఈసభలో పాల్గొన్నవారంతా, సొంతానికి వారంగీకరించరేమోగాని, జన్మతః శుద్ధాంధ్రులు. కాని హిందీమహాజనులని వ్యవహరించుకోడానికి ముచ్చటపడుతున్నారు. 'తెనుగువారు' అనిపించుకోడానికే యిష్టపడనివారు పదహారేళ్లదాకా తెనుగుబాలురకు హిందీ నేర్పకూడదంటే విని సహించగలరా?

సుబ్రహ్మణ్యం శెట్టిగారు

మా మిత్రులు, రావుసాహేబు, పింజల సుబ్రహ్మణ్యం శెట్టిగారు అకాలమరణము వాత పడ్డందుకు మేము చాలా విచారిస్తున్నాము.

శెట్టిగారు నిలకడ కలవారు. త్యాగశీలురు. దేశసేవకులు. ఆంధ్ర వాఙ్మయపోషకులు.

శెట్టిగారు చనిపోయినందున కలిగే లోటు ఓపట్టాన తీరదు.

జనవరి ౫ వ తేదీని కలిసి మాట్లాడినప్పుడు శెట్టిగారి స్థితి సందేహాస్పదంగానే ఉండినది; గాని వారికేమీ అనుమానం లేదు. "ఔషధం వంటబడుతుంది. ఆరోగ్యం కలుగుతుంది. మళ్లీ చేతనైన పని చెయ్యవచ్చు" ఇదే వారి నమ్మకం.

అప్పుడు, ఇప్పుడు జస్టిస్సుపక్షాన్ని నడుపుతూ ఉన్న ప్రముఖుల అకార్యాలు చూపిస్తూ వారనుభవించిన ఆవేదన హృదయభేదకంగా ఉండినది.

శెట్టిగారు అనేకవిధాల దేశసేవ చేశారు.

సమదర్శనీపత్రికా, వాని వార్షికసంచికలూ వారి సేవకు అక్షయ చిహ్నాలు.

హృదయ మిచ్చిన మామిత్రునకు శాంతి కోరుతున్నాము.

పండితుడా! చలించబోకు

దేశమంతా జవహరులాలు పండితుడిమీద ఒక్క పెద్ద బాధ్యత మోపింది. ప్రపంచ మంతా ఆయనమీద తన దృష్టిని లగ్నం చేసింది. ఈశ్వరుడు ఆయనమీద ఒక బండరాయిని విసరికొట్టాడు.

అయితే: కోర్టుకు తగరుతూ గుట్టుబొయ్యేలలోనుంచి జెయిల్లోకి ఊరకే త్యాగి ఆయన. ఈదుఃఖాన్ని ఆయన సమాళించుకోగలడు. కొద్ది రోజులలోనే చేతికి వచ్చే తన విధులను ఆయన సమాహితచిత్తంతోటే—సహనోత్సాహంతోటే నిర్వహించుకోగలడు.

తనతో గూడా దేశసేవ చేసిన అర్ధాంగిని తలుచుకుంటూ దుఃఖిస్తూ కూర్చోవడం ఆమె పక్షంగా శోచనీయంలో చేరుతుం దని ఆయనకు తెలుసు.

కాని మన సిచ్చిన భార్య చనిపోవడం—ఎటూ కాని వయస్సున ఈవిపత్తు కలగడం—దేశీయుల కిది భరించరానిదిగా ఉన్నది.

కమలా నెహ్రూపండితురాలికి మేము ఈశ్వరసాయుజ్యం కోరుతున్నాము.

జవహరులాలుపండితునకు మా సానుభూతిని తెలియచేస్తున్నాము.

ఇదా కాంగ్రెస్సాంధ్రుల సత్తా?

"సదేల్లక్రిందట, ఒకనాడు, అస్పృశ్యతానివారణము గూర్చి గాంధిగారితో ప్రసంగించుచు, హరిజనులతో కలసి భుజించుటకు నేనిష్టపడనని చెప్పితిని. దానికి మహాత్ముడు, 'నీవంటి దక్షిణహిందూస్థాననాయకుడే యిట్లు పలికినయెడల, మన జీవితకాలములో స్వరాజ్యము వచ్చునని యాశించుట యనుచితము' అని పలికెను. 'ఉత్తరహిందూస్థానమే దక్షిణహిందూస్థానమునకు గూడ స్వరాజ్యము సంపాదించును లెండు' అని నేను ప్రత్యుత్తర మిచ్చితిని"

కొండ వెంకటప్పయ్యగారు

ఇదీ మచ్చు.

పర్యవసానం యేమి టని కాదు ప్రశ్న.

"కాంగ్రెస్సు ప్రాప్యం స్వరాజ్యం" అని దాదాభాయి.

"స్వరాజ్యం నాజన్మహక్కు" అని తిలకు.

"నాకు స్వరాజ్యం రానే వచ్చిం" దని గాంధి.

"ఉత్తరహిందూస్థానమే దక్షిణహిందూస్థానమునకు గూడ స్వరాజ్యము సంపాదించును లెండు" అని మన వెంకటప్పయ్యగారు.

ఇలాంటి చిత్తవృత్తి కలవారిని, అరవలూ, కన్నడులూ, మళయాళీలూ దక్షిణహిందూదేశనాయకులుగా అంగీకరిస్తారో—అంగీకరించారో లేదో తెలవదు; కాని తెనుగువారు దీనిని ఆక్షేపించలేదు. తెనుగుపత్రికలు కొన్ని, ఈసందర్భంలో వెంకటప్పయ్యగారిని పొగడినవి.

కాకేమీ? కాంగ్రెస్సులో చేరిన ఆంధ్రులకు స్వతంత్రభావాలు లేవు. ఉత్తరహిందూదేశంనుంచి వారికి ఆజ్ఞలు రావాలి.

ఇలా రాస్తూ వచ్చినందుకు, ప్రబుద్ధాంధ్రయెడల, పోషిస్తూనే, కొంచెం అసంతృప్తి ప్రకటిస్తూ వచ్చిన మా మిత్రులు, గుంటూరు జిల్లా కాంగ్రెస్సాంధ్రప్రముఖులలో ఒకరు ఇక నేనా సత్యాగ్రహిస్తా రని నమ్ముతున్నాము.

మూడు అధ్యక్షపీఠాలనుంచి ఆంధ్రరాష్ట్రవాంఛ

కాకినాడ ఆంధ్రమహాసభ అధ్యక్షపీఠమునుంచీ, కాకినాడ ఆంధ్ర మహిళాసభ అధ్యక్షపీఠమునుంచీ, బెజవాడ పశ్చిమకృష్ణాజిల్లా రాజకీయమహాసభ అధ్యక్షపీఠమునుంచీ మనకు ఆంధ్రరాష్ట్రం చాలా అవసరం అనే మాట వినపడింది.

ఆహ్వానసంఘాధ్యక్షతతో, మహాసభాధ్యక్షతతో చిక్కినప్పుడల్లా రామదాసుపంతులుగారు ఈవిషయం స్మరిస్తున్నారు. అన్ని విధాలా ఆంధ్రదేశం విడిచిపెట్టిన తరవాత నేనా కామేశ్వరమ్మగారు ఈ విషయం చాలా ఉత్సాహంతో మాట్లాడగలిగారు. శాసనధిక్కారచరిత్రగూడా పూర్తిగా మరపువచ్చిన తరవాత నేనా రుక్మిణమ్మగారు ఈవిషయం ప్రస్తావించారు.

స్వాప్నికవిహారం ముగిసిన తరవాత వీరు ముగ్గురికీ ఆంధ్రరాష్ట్రం ఆగత్య మనే విషయం స్ఫురించడంలో ఆశ్చర్యం లేదు.

అయితే: ఇక ముందేనా ఈముగ్గురూ ఈవిషయంలో తీవ్రప్రయత్నాలు ప్రారంభిస్తారా?

రామదాసుపంతులుగారిమీదకంటే కామేశ్వరమ్మగారిమీదా, రుక్మిణమ్మగారిమీదా యిప్పుడు భారం యెక్కువగా ఉన్నది. ఏమంటే? వీరిద్దరూ పని చేస్తూ మాటలు చెప్పినవారు. సమాజసేవకు

మార్యం కూడా పాటించకుండా జెయిళ్లకు వెళ్లివచ్చినవారు. ఆవేదనే కాక, ఆవేశం కూడా కలవారు. వేదికయెక్కి మాట్లాడితే స్త్రీలనూ పురుషులనూ కూడా కార్యరంగంలోకి దూకించగల వక్తలు. కొన్ని సందర్భాలలో పెత్తనం వహించి ఉద్యమం నడిపిన వారు.

నిజంగా, కామేశ్వరమ్మగారికీ, రుక్మిణమ్మగారికీ ఆంధ్రోద్యమం వెంటనే చేపట్టతగినది. ఇందులో అసాధ్యాలు లేవు. అభూతకల్పన లక్కరలేదు. అపాయాలు రావు. జాతిని ఒక దారికి తేగలిగితే ఆంధ్రరాష్ట్రం నిర్మించడానికి సర్కారుకు కూడా అభ్యంతరాలు లేవు.

అఖిలభారతీయోద్యమంలో వీరి పదవి చాలా చిన్నదిగా ఉంటుంది; కాని ఆంధ్రోద్యమంలో మహోన్నతపదవి స్వాధీనపడుతుంది. పరిగెత్తుతూ నాలు తాగడంకంటే నుంచుని నీరు తాగడం మంచిది. ఆంధ్రప్రజాకి పునర్జీవనం కలిగించే సాధనాల. చేకూర్చడం తక్కువలోది కాదు. ఆంధ్రోద్యమాన్ని బాగా నడపగలిగితే అఖిల భారతీయసంస్థలో వీరికి లభించే పదవి మరొకరు పని చేస్తే రాదు. ఇంతవరకూ, పునాది—ఆంధ్రత్వం పూర్తిగా వికసించకపోవడం వల్లనే మన ప్రముఖులకు ఇరుగుపొరుగువారిలో గణ్యత లేకుండా ఉన్నది. సొంత యిల్లు చక్కబెట్టుకోలేనివా రేమి చెయ్యగలరూ?

రామదాసుపంతులుగారు కూడా ఈసంగతులు గమనించి ఆంధ్రోద్యమశంఖం పూరించగోరుతున్నాము.

పోషకులు

ఈనెలలో ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు

౧ తెలికిచర్ల వెంకటరత్నంగారు ఎం. ఏ
ఆంధ్రక్రిష్టియన్ కాలేజీ, గుంటూరు ౬-౮-౦

౨ వైద్యవిద్వాన్, కూచిభొట్ల వెంకటేశ్వర్లు గారు
శ్రీవెంకటేశ్వరాయుర్వేదనిలయం బ్రాంచి చికిత్సకులు.
ఏలూరు ౫-౧-౦

విశేష చందాలు

౩ మల్లెల శ్రీరామమూర్తిగారు జర్నలిస్టు, బెజవాడ ౩-౧-౦

౪ వై. నారాయణరావుగారు
ఎం. ఏ. ఎల్. ఎల్. బి. వకీలు, బెజవాడ ౨-౧-౦

సరస్వతీటాకీస్‌వారి ద్రౌపదీవస్త్రాపహారణం

లక్షా నాలుగువేల రూపాయల పెట్టుబడి ఖర్చుతో, అనేక ఆంధ్రయువ యువతుల అగమానాల నానాపరిశ్రమకు ఫలితంగా యిది యిప్పటికి తెరయెక్కింది.

ఈఫిలిమునే గాక, సర్గాకళామందిరాన్ని కూడా నేను ఇదే మొదటిమాటు చూడడం.

కోల్హాపురం మహారాజావారి సొంత స్టూడియోలో తయారు కావడం యీఫిలిముకు విశిష్టత చేకూర్చింది.

ఆంధ్రనాటకరంగంలో ధృవతారలలాగ మెరుస్తూ ఉన్న నటీనటులలో అనేకుల సమ్మేళనం కూడా దీనివిలువను హెచ్చించింది.

ఫిలిము నిర్దుష్టంగా వుండాలని కంపెనీ చూపిన శ్రద్ధాసక్తులు ప్రతీ అడుగునా కనబడుతున్నాయి.

కంపెనీవారు, డబ్బుకు వెనుతియ్యలేదు. నటులను ఏరడంలో అశ్రద్ధ చెయ్యలేదు. కాలహరణానికి జంకలేదు. శ్రమకు భయపడలేదు. సహజమైన ఉత్సాహంతోటీ, హఠాత్తుగా ఎదురుకున్న పోటీవల్ల కలిగిన ఆవేశంతోటీ వారు, గుణం కోసమే పాటుపడ్డారు.

అయితే: ఇవాళ తెనుగుఫిలిములను గురించి రాయడం అంటే తప్పు లెంచడంతోటే సరిపోతోంది.

సుమారు ఇరవైఫిలిములకు పైగా వచ్చినా, తెనుగుఫిలిములను డైరక్టు చేసేవారిలో ఆర్థికంగా తప్ప కళావిషయంలో అభివృద్ధీ, లాఘవమూ, చాతుర్యమూ ఎంతమాత్రమూ కనపడకుండా ఉన్నప్పుడు, విలేఖరులకు, నింద కలిగించే యీఅవస్థ తప్పకపోవడంలో ఆశ్చర్యకరమైన దేమీ లేదు.

ఫిలిము డైరక్టు చేయడానికి విలక్షణమైన ప్రతిభ కావాలంటే—అపరిభాషణ్ణంగా తెలిసి అనుభవం కూడా ఉండాలంటే నిజమే; కాని నాట్యకళా, సంగీతకళా, కవితాకళా, చిత్రకళా వీటికి సంబంధించిన పాండిత్యం—అనగా నికరమైన సాహిత్యం లేకపోతే అవిలక్షణప్రతిభా, అనుభవమూ గణ్యకున్నా కొరగావు.

ప్రకృతం, యీఫిలిమును డైరక్టుచేసినవారిలోనూ, పర్యవేక్షణం చేసినవారిలోనూ ఈవైశిష్ట్యం యేమాత్రం ఉన్నదో—ఇదీ యిప్పుడు మనం చూడతగ్గది.

ఉద్యానవనంలో సత్యాకృష్ణుల విలాసాలతో ఫిలిము ప్రారంభమయినది. ఆసందర్భంలో చూపిన పిట్టలజంటా, తెల్లతామరపువ్వుల జతా చాలా చక్కగా ఉన్నవి. అవి సత్యాకృష్ణుల దాంపత్యమునకు మనాకాంక్షార్థసూచనలై ద్రష్టల హృదయాలను పరిష్కృతాలుగా చేశాయి. సత్య వేషభాషలున్నూ బాగున్నాయి; కాని అక్కడ విదూషకుణ్ణి ప్రవేశపెట్టడం చాలా హాస్యాస్పదంగా ఉన్నది. అర్జునుడి రాక తెలియపరచడం తప్ప, అక్కడ, అతను చూపిన ప్రయోజకత్వం యేమీ లేదు. అక్కడ ఉండిన జంగమవల్లులవంటి పరిచారికలలో ఎవరచేత నైనా యిది యింతకంటే చక్కగానూ, సరసంగానూ—విశేషించి జనరంజకంగానూ నిర్వహింపచేయవచ్చును. అయితే: డైరక్టరుకు అక్కడ మోటహాస్యమే కావలసివచ్చినది.

ఇంతే కాదు. ఈవిదూషకుని చర్యలు చూపినచోట నల్లా కటువుగానే ఉన్నవి. అసలీఫిలిములో విదూషకుడితో పని లేనే లేదు.

అలాంటి స్థితిలో యిక విదూషకుడి వికృత—అశాస్త్రీయవేషాన్ని గురించి విచారణ యెందుకూ ?

కృష్ణార్జునుల స్నేహం మనలో ఆదర్శభూత మయినది: కాని అర్జునునిలో చనవు కనపడలేదు. కృష్ణునిలో ఆదరం కనపడలేదు. ఎవరో దూరబంధువు రావడం—ఇవతలివారు విధిలేక వారి ఆహ్వానం అంగీకరించడం—ఇలాగ ఉన్నది ఆఘట్టం. పైగా ఆసమయంలో సత్య కృష్ణుని పెనవేసుకోడంలో ఔచిత్యం యేమీ లేదు. అంతకు పూర్వం సత్య అర్జునుణ్ణి ఎరుగునా? ఫిలిము చూసిన ప్రతివారికీ ఇలాంటి సందేహం కలక్కమానదు.

సత్యాకృష్ణులు ఇంద్రప్రస్థానికి వచ్చినప్పుడు ద్రౌపది వారికి స్వయంగా హారతి యివ్వడం చాలా చక్కగా ఉన్నది. ఈవస్త్రాపహరణగాధలో ద్రౌపదీ, కృష్ణుడూ—ఈయిద్దరె ప్రధానపాత్రలు. ఈకారణంవల్ల కూడా ద్రౌపది స్వయంగా హారతి యివ్వడంలో మంచి రసపుష్టి ఉన్నది; కాని ఆసమయంలో అక్కడ పాండవుల సిగ్నసం కాలేదు. అంచేత అక్కడ చివరికి రసభంగ మయినది.

చిత్రశాలలో సత్యాద్రౌపదుల సంభాషణ చాలా చక్కగా ఉన్నది. కుల స్త్రీలకు ఇది అపారమైన ఔజ్వల్యం కలిగించే సన్నివేశం. తిలకం కన్నా ంటికి క్కడ చూపించిన నేర్పు చాలా ప్రశంసాపాత్రంగా ఉన్నది: కాని చెరకుముక్క తినిపిస్తూ కృష్ణుణ్ణి ప్రవేశపెట్టడం—ధిక్! డైరక్టరు చేసిన తప్పులలో దీనికి మించినది మరి లేదు. చెరకు ద్ద కోసుకుపోవడంవల్ల కృష్ణుని వేలు తెగి రక్తం కారుతుంది. ద్రౌపది వెంటనే అమూల్య మైన తన చీర చెరగు చింపి కృష్ణుని వేలికి చుట్టబెడుతుంది. దుశ్శాసనుడు ద్రౌపది చీరలు ఒలిచినప్పుడు కృష్ణు డామెను అక్షయవస్త్రా లిచ్చి రక్షించడాని కిది మంచి పునాది. అతిలోక రమణీయ మైన యిలాంటి కల్పన చేసిన డైరక్టరు కృష్ణుణ్ణి చెరకుముక్క తినిపిస్తూ ప్రవేశపెట్టడం సహజంగా వెర్రివాడి చేతి రాతిని స్ఫురింపచేస్తోంది.

ఇది యిలా ఉండగా: ఇక్కడ కూడా సత్యకు ద్రౌపదివల్ల గర్వభంగం కావడం సరసంగానే ఉన్నది; కాని ద్రౌపది చీరచెంగు చింపుకోడం తెరమీద కనపరచకపోవడం చాలాపొరపాటు. అత్యసాంత్రికి వేలు అపోశనం పట్టిన ఫిలి మిది. కాకపోయినా, తెర మీద కనపడేటట్టు చీరచింపడానికి తగిన ఏర్పాట్లు చెయ్యడం యేమీ కష్ట మైన పని కాదు. చింపడానికి ద్రౌపది తన చీరచెంగు పట్టుకోడం దాకా నేనా చూపించి ఉంటే ఇలాగ రసాభాసం కాకపోవును. చీరచెంగు చింపడంలో కలిగే ధ్వని చాలా సహజంగా నే వినపడింది. కాని చింపడంలో ఇక్కడ చాతుర్యం ప్లాగస మయిపోయింది.

ఇది యిలా ఉండగా: సత్య పరుగుపరుగున పోయి ఒక గుడ్డ తెచ్చేటప్పటికి ద్రౌపది పీలికలో సగం కృష్ణుని వేలికి చుట్టడం అయిపోయింది. కృష్ణుని పాటగూడా అప్పటి కప్పుడే మెలికలు తిరిగిపోతోంది. కాని సత్యవచ్చి తెల్లపోయింది. ఎందుకు? తనకంటే ముందు ద్రౌపది గుడ్డపేలిక తెచ్చి కృష్ణుని వేలికి చుడుతూనే ఉన్నందుకా? అక్కడ తిలకం నిర్విణ్ణతను చక్కగానే చూపించినది; గాని పేలికను బట్టి అది చీర కని ఊహించి, చీరచెంగు చూసి నిజం గ్రహించి— ఇంత తంతు జరిగే దాకా సత్యకు నిర్విణ్ణత కలగడాని కవకాశం లేదు. ఇది యిలా కాక: సత్య, మాటవిని పిలుస్తూ ముందుకి అడుగు వేశాటప్పటికే ద్రౌపది తన చీరచెంగు చింపితే, ఆశబ్దంతో సత్య వెనక్కి తిరిగిచూసి, జరుగుతూ ఉన్నది అర్థం చేసుకుని, తెల్లపోయి. సిగ్గుపడి—ఎంత కల్పన కవకాశం వుండే సన్నివేశం యిదీ! ఇలా చేస్తే అందరు పరిచారిక లక్కడ పోగుపడడాని కవకాశం లేకపోవచ్చు: నిజమే. అయితే: వారు రాకపోతే అక్కడ చెడిపోయేది ఏమీ లేదుగా ?

ఇక్కడ రసభంగం కలిగించిన సందర్భం మరోటి ఉన్నది. ద్రౌపది తన వేలికి గుడ్డపీలిక చుట్టబెడుతూ ఉంటే కృష్ణుడామెను మెచ్చుకుంటూ ఒక పాట పాడతాడు. కాని అక్కడ వచనంతోటే యెక్కువ రక్తి కట్టించవచ్చు. ఇదీ కాక: కృష్ణుడిపాట పూర్తి అయెదాకా సత్య ఏమి చెయ్యాలి? డైరక్టరు ఇదేమీ యోచించలేదు. ప్రథమంలో సత్య, నిర్విణ్ణతను బాగానే కనపరిచింది; కాని అది యెంతసేపు నిలుస్తుంది? అయితే: నిలవకపోతే యెలాగా? ఈవిధంగా కూడా యిక్కడ రసభంగం కలిగింది.

ఇక్కడ సత్యకు సంభవించిన చిక్కులాంటిదే అంతకు పూర్వం ద్రౌపదికి కూడా తటసించింది. చిత్రాలు చూసివచ్చి ద్రౌపదీసత్యా కూచున్నారు. వేణువుతోబాటు రెండుమూడు చెరకుముక్కలు కూడా పుచ్చుకుని కృష్ణుడు తక్కుతూ తారుతూ లోపలకు వస్తున్నాడు. ఇది సత్య చూడలేదు. ద్రౌపది చూడలే నని చెప్పడానికి వీలులేదు. ఏమంటే? ద్రౌపది వారచూపులు, ఆమె కృష్ణుని రాకను గ్రహించినట్టూ, సత్య యిదేమీ యెరక్కుండా పాట పాడుతూ కూచోడంవల్ల ఆమె కొంటెచూపులు మొదలుపెట్టినట్టూ స్ఫురింపచేస్తున్నాయి. ఇది యేమయినా సత్యపాట యెంతకూ పూర్తి కాకపోవడం వల్ల చేసే దేమీ లేక ద్రౌపది అనేక అవస్థల పాలయింది. కృష్ణుడు అడుగు కదపడానికి కసలే వీలులేకపోయింది. కాని డైరక్టరు కీవిషయం తోచలేదు.

ఈఘట్టాన్ని గురించి ఇంకొక్కమాట. కృష్ణుడి వేలు తెగాటప్పటికి అతని దంతాలు కొంత వేట సాగించనే సాగించాయి. రసన రసగ్రహణం కూడా బాగానే చేసింది. అయితే: కృష్ణుడు చెరకు పిప్పి యేమి చేసినట్టు? అక్కడ అందు కుపయోగించే యేర్పాటు లేమీ ఉన్నట్టు లేదు. కృష్ణుడు పిప్పి మింగే వాడని కాని చెప్పడాని క్కూడా వీలులేదు. మరేమి జరిగినది? కాని సత్యకు కోపం వచ్చింది. అది సిగ్గువల్ల కలిగింది. యుక్తిప్రత్యుత్తరలతో తన్ను పరాభవించిన పాండవపట్టమహిషి యెదట తన భర్త చెరకుముక్కలు పళ్లతో పీకుకొని తినడం—ఇది ఆమెకు నామోషీ అనిపించింది. నిజమే. అది బాగానే ఉన్నది. ఈసిగ్గుతో, దీనివల్ల కలిగిన కోపంతో ఆమె “మీ రిలాగ చెరకుముక్కలు తినడం చూస్తే యెవ రేనా నవ్విపోతా” రన్నది. దీనికి కృష్ణు డేమి

చెప్పాలని కాదు మన ప్రశ్న. సత్యా, అప్పుడు డైరక్టరును కూడా ఇలా అడిగితే యెంత ఉచితంగా ఉండేదీ?

చిత్రశాలను గురించి ఒక్కమాట. అది చిత్రశాల అనుకోడానికి తగిన గుర్తులున్నాయి. కాని చాలవు. సత్యా ద్రౌపదీ అర్జునుడు మత్స్యయంత్రం కొడుతూ ఉండిన చిత్రం దగ్గిరికి వెళతారు. అర్జునుడు కిందికి చూస్తూ ధనుస్సు ఎక్కుపెట్టాడు. అతను బాణం యింకా పడిచిపెట్టలేదు. కాని పూలమాల వెయ్యబోతూ ద్రౌపది దగ్గిరగా నుంచుని ఉన్నది. తరవాత నరకాసురవధ చిత్రం నరకుడు వికృతరూపంలో ఉన్నాడు. సత్య రథంమీద నుంచుని ఉన్నది. కృష్ణుడు సరిగా కనపడలేదు. కనపడినంతవర కైనా స్ఫుటంగా లేదు. తరవాత వారిద్దరూ కృష్ణతులాభారచిత్రం దగ్గిరికి వెళ్ళారు. కృష్ణుడు కాటాలో కూచుని వుండడం మెరుపులాగ మెరిసింది. అంతే. మరి కనపడలేదు. ద్రౌపది తులసిదళం మాట తెచ్చేదాకా అది ఫలానా అని నిశ్చయం కలగలేదు. ఈలోపాలు చిత్రకారునివా? ఫొటోగ్రాఫరువా? అందరినీ శాసించే డైరక్టరువా?

—మనవి చేస్తా

ఒక ద్రష్ట

'గంధర్వ' రత్నపురుషలేహ్యము

రత్నపురుష గొప్ప వనమూలిక

ఇది శుక్లనష్టము కట్టును. శరీరమునకు కండలు పెంచి బింకము కలిగించును. వీర్యవృద్ధి చేసి జీవిత సౌఖ్యము చేకూర్చును.

రత్నపురుషతో ఇతరమూలికలు అనేకములు చేర్చి తయారు చేయబడిన మధురమైన లేహ్యము.

నెలకు ఒక పౌను, నెల ౩-౦-౦. పోస్టుఖర్చులు ౦-౧౪-౦.

గంధర్వఫార్మసీ—రాజమండ్రి

హిందీవల్ల తెనుక్కి జరుగుతూ వున్న అపకారం

"......(నెల్లూరుమండల ద్వితీయ హిందీమహాజనసభ) ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీయుత (బెజవాడ) గోపాలరెడ్డిగారు ఆంధ్రములో ఉపన్యసించుచు......బెంగాల్ రాష్ట్రములో రవీంద్రనాథటాగూరు బెంగాలీభాషలను వృద్ధికి తెచ్చియుండె ననియు అదే మోస్తరుగా భారతదేశములో హిందీభాషను అంత ఖ్యాతి త్వరలో రాగలదనియు హిందీభాషవలన హిందూమహమ్మదీయకలహములు కూడా తగ్గుననియు అనేక వుదాహరణములతోటి ఉపన్యసించిరి"

(౨౭-౨-౩౬) ఆంధ్రపత్రిక

అప్రస్తుతమైన దానికి ప్రాముఖ్యం కలిగించాలంటే యిలాగి వాదించక తప్పదు.

రెడ్డిగారికి, ఈసందర్భంలో, టాగూరుగారి ఉదాహరణ ఏమీ ఉపకరించదు. ఏమంటే? బెంగాలీ, వారి మాతృభాష. వారు మాతృభాషయెడల అంతరంగికభక్తులు. విశ్వాసి అయిన సేవకులు. హిందీకి వారేమీ దోహదం యివ్వలేదు. హిందీని గురించి వారెప్పుడూ ఇలాంటి ప్రసంగాలు చెయ్యలేదు. మరి గోపాలరెడ్డిగారు?

మరిన్ని, బంగాళాదేశంలో, టాగూరుగారు బంగాళీభాషను వృద్ధికి తెచ్చి ఉంటే అదే మోస్తరుగా హిందీభాష ఎలాగ ఖ్యాతి పొందుతుందీ?

అన్నిటికంటే వింత, "హిందీభాషవలన హిందూమహమ్మదీయ కలహములు కూడా తగ్గు" నంటున్నారు రెడ్డిగారు. హిందువులకూ మహమ్మదీయులకూ కలహాలు లేని యీదక్షిణదేశంలో ఏమి చెప్పినా చెల్లిపోతుంది కాబోలు! దీనివల్ల హిందూమహమ్మదీయ మైత్రి విషయంలో యీవర్గంవారికి గల ఆశయాలు బోధపడుతున్నవి. అయితే: కాన్పూరు, లక్నో మొదలయిన హిందీనగరాలలో హిందువులకూ (హిందూస్థానీలకూ) మహమ్మదీయులకూ కలహాలు జరగడం లేదూ? గణేశశంకరవిద్యార్థిగారు చచ్చిపోడానికి కారణం యేమిటీ? శ్రద్ధానందస్వాములవారికి హిందీ తెలవదూ?

అవును మరి. ప్రకృతం నిరుపయోగమయిన హిందీని అమాయిక ప్రజలమీద వేసి రుద్దాలంటే వీలయిన పద్ధతులన్నీ అవలంబించాలి.

కాని ఆంధ్రయువకులలో కొందరైనా ఇది గ్రహించలేకపోతారా?

సంపాదకుడు

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి *** రాజమహేంద్రవరము

నవలలు— నవరసభరితములగు నవలలు—ముచ్చటగొల్పు బొమ్మలతో—ముద్దులొలుకు కాలికో యొండులతో—రెండుమాసముల కొక్కొక్క నవల. నడుమ నడుమ చిన్న చిన్న అనుబంధగ్రంథములు వెలువడుచుండును. చందాదారులుగ ప్రవేశించుటకు రు 0—4—0 చందాదారులు ఒకేసారి రు 7-8-0 ను ముందుగా పంపినచో వరుసగా ఆరుపుస్తకములు అన్‌రిజస్టర్డు పార్శిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11 ప్రేమసుందరి	1 8 0	25 కుంకుమభరణి	1 8 0	39 ఉగ్రహారము	1 8 0
12 నాగశిఖామణి	1 8 0	26 జాగిలము	1 8 0	40 ఛిన్నహస్తము (1 వ భాగము)	1 8 0
13 లక్ష్మీప్రసాదము	1 8 0	27 మొగలాయీదర్బారు 2 భా॥	1 8 0	41 ఛిన్నహస్తము (2 వ భాగము)	1 8 0
14 హత్యాగారహస్యము	1 8 0	28 సరస్వతి	1 8 0	42 కంకణరహస్యము	1 8 0
15 ఫాస్టు (1 వ భాగము)	1 8 0	29 ఆనందాభాయి	1 8 0	43 సంజీవి (1 వ భాగము)	1 8 0
16 ఫాస్టు (2 వ భాగము)	1 8 0	30 హత్యాన్వేషణము	1 8 0	44 సంజీవి (2 వ భాగము)	1 8 0
17 కుముద్వతి	1 8 0	31 మొగలాయీదర్బారు 3 భా॥	1 8 0	45 ప్రజారాణి	1 8 0
18 చిన్నకోడలు	1 8 0	32 గంగ	1 8 0	46 హత్యాభ్రమ	1 8 0
19 రహస్యభేదనము	1 8 0	33 మొగలాయీదర్బారు 4 భా॥	1 8 0	47 కౌశిఖండము	1 8 0
20 సింహగడము	1 8 0	34 కోహినూరు	1 8 0	48 సేవాశ్రమము (1 వ భాగము)	1 8 0
21 మణిహారము	1 8 0	35 ఆటీన్ మనోలా	1 8 0	49 సేవాశ్రమము (2 వ భాగము)	1 8 0
22 మొగలాయీదర్బారు 1 భా॥	1 8 0	36 అపరిచిత	1 8 0	50 దాసీకన్య	1 8 0
23 ఘటనాచక్రము	1 8 0	37 అంతఃపురము (1 వ భాగము)	1 8 0		
24 రాజసుందరి	1 8 0	38 అంతఃపురము (2 వ భాగము)	1 8 0		

అనుబంధములు

1 మృత్యురంగిణి	0 12 0	9 యమునాబాయి	1 0 0	17 లలిత	1 0 0
2 అభాగిని	0 12 0	10 శ్యామల	1 0 0	18 పెండ్లిపందె	1 0 0
3 ధర్మనేషి	0 12 0	11 కాంతంకథలు (చిన్నకథలు)	1 0 0	19 కథావళి	1 0 0
4 విదురుని యుపదేశములు	1 0 0	12 కాలసర్పి	1 0 0	20 నాలుగుకథలు	1 0 0
5 కాంచనమాల	1 0 0	13 భారతకథాసారం	1 0 0	21 స్త్రీప్రబోధిక	1 0 0
6 సీమంతిని	1 0 0	14 కథాకల్పవల్లి (చిన్నకథలు)	1 0 0	22 అదృశ్యము (1 వ భాగము)	0 12 0
7 సుశీల	1 0 0	15 అరక్షణీయ	1 0 0	23 ఉదంకుడు	0 12 0
8 శశిరేఖ	1 0 0	16 మాధవి	1 0 0	24 భేతాళకథలు	0 12 0

నాటకములు

1 మార్కండేయ	0 12 0	5 షాజహాను	1 0 0	9 దంపతులు	1 0 0
2 అహల్యాశాపవిమోచనము	0 12 0	6 నూర్జహాను	1 0 0	10 విజయవిజయం	1 0 0
3 మిహిరాకులపతనము	1 0 0	7 దుర్గాదాసు	1 0 0	11 భక్తకుచేల	1 0 0
4 శశిమాల	1 0 0	8 చంద్రగుప్త	1 0 0		

 ఈ గ్రంథములు రాజమండ్రీలో కలాభివర్ధనీ పరిషత్తులోను దొరకును.

సరస్వతీ పాకెట్ డిక్షనరీ యొక్క ఒక నమూనా పుట :—

LIONESS 425 LITTER

Lioness—*n.* ఆడుసింహము
Lip—*n.* పెదవి
Liquifiable—*adj.* కరగునట్టి ద్రవరూపము చెందెడు
Liquify—*v. t. & v. i.* కరగించు లేక ద్రవమగు
Liquid—*n.* ద్రవపదార్థము : *adj.* ద్రవరూపమైన, ప్రవహించునట్టి
Liquidate—*v t.* (ఋణములు) తీర్మానముచేయు, పరిష్కరించు : ఆస్తి అప్పులను తేల్చుకొని పరిష్కరించు: *n.* Liquidator
Liquidation—*n.* ఋణముల పరిష్కారము
Liquor—*n.* ద్రవము : కల్లు లేక సారాయి
Lisp—*v. i.* వచ్చియురాని మాటలాడు ; *n.* అవ్యక్తపు మాటలు
List—*n.* జాబితా, బట్టయొక్క అంచు : *pl.* యుద్ధప్రదర్శనము జరుగు ఆవరణము: *v.t. & v. i.* అకచుకట్టు పనిలో చేర్చుకొను, కాంక్షించు, విను
Listen—*v. i. & v. t.* విను, ఆలకించు, శ్రద్ధాళువగు, లక్ష్యపెట్టు
Listless—*adj.* జాగ్రత్తలేని : ఉపేక్షించెడు
Literal—*adj.* ప్రతిపదమునకు సరిగానున్న, అలంకారము కానిది : *adv.* Literally [సం. మైన
Literary—*adj.* సారస్వత
Literate—*n.* సారస్వత విజ్ఞానము కలవాడు, పండితుడు : *adj.* పాండిత్యముగల
Literature—*n.* సారస్వతము, సాహిత్యము
Lithe / Lithesome } *adj.* మెత్తని: వంగెడు
Lithography—*n.* రాతిపైనున్న వ్రాతల అచ్చుతీసెడు విద్య : *adj.* Lithographic-cal
Litigant—*n.* దావాలో నికక్షిదారుడు ; *adj.* వివాదపడెడు
Litigate—*v. t. & v. i.* వ్యాజ్యమాడు, వివాదపడు
Litigation—*n.* న్యాయస్థానమందు జరుగు వివాదము
Litter—*n.* డోలీ, మోసికొనిపోవు పడక : పందియొక్క ఒకయీత పిల్లలు, కల్మషము, చెత్త : *v. t.* (పంది) ఈను చెత్తతో నింపు

సరస్వతీ ఇంగ్లీషు-తెనుగు పాకెట్టు డిక్షనరీ

Saraswathi English-Telugu
POCKET DICTIONARY.

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

గ్లేజు కాగితము—665 పేజీలు
సుమారు 17000
ఇంగ్లీషు పదములకు సులభమగు
తెలుగు అర్థములు—బాలబాలిక
లకు మిక్కిలి యుపయోగకరము.
చక్కని క్యాలికో బైండు.
వెల ప్రతి 1 కి రు 1-8-0



అచ్చులో నున్నది !

సరస్వతీ పవర్ ప్రెస్‌వారి ప్రచురణము, రాజమండ్రి.

మంచి గ్లేజుకాగితము ! సొగసైన క్యాలికో బైండు !! పుస్తకములో వస్తుగుణప్రబోధముగల పేజీలు 1000 పైగా నుండును. వెల ప్రతి 1 కి 5-0-0

ఇది సనా ... ను అసందిగ్ధముగ తెలియజేయు అపూర్వగ్రంథరాజము. ఆంధ్రవైద్యలోకమునకు, నైద్యో ... పకరమగునటుల బ్రహ్మశ్రీ ఆయుర్వేదభూషణ భిషగ్వర పండిత వీటూరి వాసుదేవ ... తిరు ... వ్రాయబడినది. ఇందు సందిగ్ధద్రవ్యములన్నియు నిర్ధారణచేయబడి ప్రచురింపబడినవి. ... శాస్త్రి ... ద్రవ్యగుణములు ... బడినవి. వస్తువునందలి రసవీర్యవిపాకప్రభావములను గుణములను విడదీసి వస్తు ... మిక్కిలి ...

వస్తుగుణప్రకాశిక మాదిరి పేజీ.

కుంకుమపూవు :— కాశ్మీరజ - కుంకుమ — Corcus-Salivus. Eng. Saffron.

స్వరూపము — ఇది కాశ్మీర దేశమునందును, హీరా దేశమునందును పుట్టు సుగంధద్రవ్యము. దీని కేసరము లెఱ్ఱగను, కొంచెము తెల్లగను యుండును. రంగు వేయబడిన కుత్రిమ కుంకుమపువ్వు బజారులో గలదు. కుంకుమపువ్వు చేతిలో నలిపిన రంగంటుకొనక యుండినచో నది, అస్సలైనదని తెలియవలెను. నీటిలో వేసిన నీరు యెఱ్ఱబడక యుండినది శ్రేష్ఠమైనది. అసలైన కుంకుమపూవు కొంచెము చమురుగలిగి యుండును.

గుణములు — ఇది కారము, చేదు, రుచులు గలది. వేడిచేయు స్వభావము గలది. విపాకమున కారపు రుచిగ మారును. లఘుగుణము. వాతకఫములు హరించును. దగ్గులు కట్టును. విషదోషములు శమించును. కంఠరోగములు, తలనొప్పులు పోవును. వీర్యవృద్ధియు ధాతుపుష్టియును గలిగించును. ముక్కు, చెవి, కన్ను, నోరు, శిరస్సు మొదలగు నూర్ధ్వజత్రుగత రోగములను శమింపజేయును.

ప్రయోగము — అశ్మరీ-కృచ్ఛ్రములకు :— కుంకుమపూవు ద్రాక్షరసముతో కలిపి త్రాగిన సర్వకృచ్ఛ్రములు, అశ్మరులు శమించును. (చి. 26 అ. చరకము.)

మూత్రరోధజ-ఉదావర్తమునకు:—కుంకుమపూవు కషాయమును లోనికి త్రాగిన ఉదావర్తము తగ్గును.

మూత్రాఘాతమునకు :—కుంకుమపూవు మెత్తగా నూరి నీటిలో కలిపి దానిలో తేనెవేసి రాత్రి నిలవయుంచి ప్రాతఃకాలమున త్రాగిన మూత్రకృచ్ఛ్రములు తప్పక శమించును. (59 అ. సుశ్రుతము)


శిరోరోగములకు :—కుంకుమపూవును పంచదారయును గలిపి ఆవునేతితో వేచి నస్యము చేయించి యుపయోగించిన కనుబొమలమధ్యను, కణతలయందును, నేత్రములయందును, చెవులయందును, సూర్యావర్తకమను శూలయు నశించును. (చక్రదత్త)

బొల్లికి :—రేలవేరు నీటిలో నఱగదీసి అగంధములో కుంకుమపూవు కలిపి బొల్లికి రాసిన బొల్లులు తగ్గును. ముఖముపై మొటిమలుకూడ తగ్గును.

ప్రసవస్త్రీ మైలరక్తశోధనకు :—రెండు చిన్నములకుంకుమపూవును 6 మిరియములును కలిపి నీళ్లతో నూరి ప్రసవస్త్రీ కిచ్చిన గర్భశోధన మొనరించి మైలరక్తమును వెడలించును. జ్వరమును కూడ రాకుండ కాపాడును.

నేత్రరోగములకు :— ఇందుబగింజ గంధములో కుంకుమపూవు కలిపి కంటిచుట్టును పట్టువేసిన కంటివ్యాధులు తగ్గును. మరియు నిమ్మపండ్లరసములో కరక్కాయ అరగదీసి దానిలో కుంకుమపూవు కలిపి కంటిచుట్టు పట్టువేసిన నేత్రరోగములు తగ్గును.

అమృతాంజనము



అన్ని నొప్పులను

బాధలను కుదుర్చునని

తమకు తెలియును

అయిన తెలియవలసిన దేది !



నేడు దేశమంతటను కుక్కగొడుగుల వలె తలలెత్తిన నకలు మందుల చూచి మోసపోకుండుటయే !

బజారులలో కొనుటకు పూర్వము మా ట్రేడు మార్కు గుర్తులన్నిటిని జాగ్రత్తగా పరిశీలించుడు.

గంధర్వకళ

రక్తపుష్టి, వీర్యవృద్ధి, నరములకు బిగి కలిగించు తియ్యని లేహ్యము

అనేకులకు మరల మగతనము కలిగించి మెప్పుపొందినది

గంధర్వకళ—యౌవనము సంఘటించును. శుక్లనష్టము కట్టును. పుంస్త్వము పెంపుచేయును. కామోద్రేకము కలిగించును. సంభోగశక్తి హెచ్చుచేయును. మనోల్లాసము కూర్చును. ఆనందము కలిగించును. ప్రమేహములను జయించును.

కీళ్ళనొప్పులు, దురదలు, తిమ్మిరలు, పోనాడుటలో గంధర్వకళ ప్రత్యేకశక్తికలది. సవామేహములమీద ఇది చేయుపని అసాధారణమైనది. దీనిని ఎప్పుడును సేవించుచుండినచో ముసలితనము కనబడదు. ఏవ్యాధులును చేరవు. ఇది బాలెంతరాండ్రకును చాల మేలుచేయును. వారి శరీరములకు పూర్వపుబిగి కలిగించును. పౌను రు ౩—౦—౦

మలయచందనము

సెగరోగమునకు పేరుపొందిన ఔషధము

పోటీలలో నెగ్గినది. నకళ్ళను చూచి మోసపోకుడు

ఈ క్రూరవ్యాధివలన బాధపడువారికి మా మలయచందనము నాలుగువందల యేండ్లనుండి గురుపరంపరగా వాడబడుచున్నది. ఇది సంస్థానములయందును రాజకుటుంబములయందును వాడుటకు కనిపెట్టబడినది. కావునసే పథ్యము లేదు. పిచికారీతో పనిలేదు. సెగరోగము తగిలినట్లు, మందు పుచ్చుకొనుచున్నట్లు యెవరికీ తెలియగూడదంటే మా మలయచందన మొక్కటే అందుకు తగినది. నకళ్లు బయలుదేరుచున్నవి. పరిశీలించకుండ ఏ యౌషధమును పుచ్చుకోవద్దు. గంధర్వఫార్మసీవారి మలయచందనమే కావలె నని కోరుడు. అనేక వైద్యులు సొంతమందులను విడిచి దీనిని వాడి విజయము, బహుమతులు పొందుచున్నారు. మూడుపూటలలో గుణమిచ్చును. ఎరుపు, తెలుపు, పచ్చసెగలకు ఇది రామబాణము. రస విష గంధకములు చేరని మూలికాయోగము. ఇక్కడకు అక్కడకు పరుగెత్తక నేడే మాకు వ్రాయుడు.

డబ్బి ౧—౮—౦ దీని కనుపానము చందనతైలము ఔన్సు ౩—౦—౦ రెండును ఖర్చులతో ౬—౦—౦

నాగరఖండము

అజీర్ణములకు శూలలకు, పరిణామశూలకు చాలశ్రేష్ఠమైనది. ఆకలిలేకపోవుట, కడుపుఉబ్బరము, నొప్పి, నోట నీళ్ళూరుట కడుపులో మంట, పొత్తికడుపులో పోటు, కంఠములో మంట, ఓకిరింత, వాంతులు, పుల్లత్రేనుపులు, భస్మకము, అరుచి—వీటిని త్వరగా తగ్గించును. విడువకుండ ఒక్కపౌను సేవించినచో ఎట్టి గురుపదార్థమైనను సులభముగా జీర్ణమై, మరల ఆకలి కరకరలాడును. రక్తపుష్టి కలిగించును. పౌను రు ౩—౦—౦

గంధర్వఫార్మసీ—ఇన్నీసుపేట, రాజమండ్రి

శాస్త్రీయౌషధములు

వాసావలేహ్యము

ఉబ్బసముతో బాధపడువారికి ఇది చాల ఉపయోగకరము. మలబంధమును విప్పుటలో దీనికి చాల పేరున్నది. ప్రేగులను శుభ్రపరిచి, ఘనీభవించిన శ్లేష్మమును కరిగించి, ఇది, క్రమ్మముగా ఉబ్బసవ్యాధిని నిర్మూలము చేయును. మరియు యిది రక్తపిత్తము, ఉరఃక్షతము, దగ్గులు, క్షయ—వీటికి గూడ ఆరోగ్యకరమైనది. సామాన్యంగా మలబంధముతో బాధపడువారి కందరికిని ఇది అత్యుపయోగకరము. సీసా 1కి 3-0-0

మహాభృంగరాజతైలము

నెరసిన వెండ్రుకలను నల్లబరచును. వెండ్రుకలను రాలనివ్వదు. కళ్ళపోట్లు కంటిజబ్బులు తగ్గించును. శిరోవ్యాధులను చేరనివ్వదు. వెండ్రుకలను నల్లగను, మృదువుగను, పొడవుగను, గుబురుగను పెంచును. [illegible] తైలముతో దినదినము బాధపడువారు దీనివలన శాశ్వతఫలమును పొందగలరు. నమ్మకమైనది

8 ఔన్సుల సీసా 2-0-0

గంధర్వదంతచూర్ణము

ఇది బజారు బూడిద లరకము కాదు. ఆయుర్వేదయోగము. దంతవ్యాధులను, ముఖవ్యాధులను పోగొట్టును. నోటి అరుచి, దుర్వాసన, పుప్పి, దంతములనుండి రక్తముపడుట తగ్గించును. ఘుమ ఘుమ లాడు చక్కని చూర్ణము. డబ్బి 0-4-0

ద్రాక్షారిష్టము

దగ్గు, [illegible], క్షయ, మున్నగు కఫవ్యాధులను [illegible], రక్తపిత్తము ఉరఃక్షతము, జయించును. కఫవ్యాధి పీడితులకు కోష్ఠమును శుభ్రపరచుటలో దీనికి ప్రత్యేకశక్తి యున్నది. బలవంతులును, ఆరోగ్యవంతులును గూడ దీనిని ఎప్పుడును వాడుచుండినచో చాల మేలు చేయును. బలకారి. తియ్యనిమందు. సీసా. 1-8-0

వైక్రాంతభస్మము

కఫవ్యాధులతో చాల పనిచేయును. శ్లేష్మహరము, మూత్రకృచ్ఛ్రములు తగ్గించును. వీర్యవృద్ధి, తేజస్సు కలిగించును. అనుపాన భేదములతో అనేక గుణములు కలిగించును. తులము 2-0-0

మహాఖండాభ్రకలేహ్యము

మహారాజులు సుకుమారులు వాడతగిన ఔషధము. పైత్యమూలమున కలిగే సకలబాధలను ఇది సమూలముగను శీఘ్రముగను దూరము చేయును. ఇది అన్నము పచనము చేసి, రుచి పుట్టించి ఆకలి కలకల లాడించును. శరీరపుష్టి, వీర్యవృద్ధి కలిగించును. అమ్లపిత్తము, శూల, పాండువు, శ్వాసకాసలు, కామల, పీనస, గుల్మము, కంఠరోగములు వీటిని జయించును. మలబంధమును పోగొట్టుటలో దీనికి ప్రత్యేకశక్తి కలదు. సీసా 3-0-0

భృంగామలకతైలము

శిరస్సు వేడిగానుండుట, తలనొప్పి, కండ్లమంట, శిరోజములు తెల్లబడుట, రాలిపోవుట మున్నగు బాధలను అతిత్వరగా తగ్గించును. కండ్లకు చలువ చేయును. చుండు పుట్టనీయదు. అతినిద్రను తగ్గించి సుఖనిద్ర కలిగించును. వెండ్రుకలను తుమ్మెదరెక్కలవలె నల్లబరచును. మరియు కర్ణశూలలు, ఉన్మాదరోగములు, అపస్మారములు తగ్గించును. 4 ఔన్సులు 0-10-0 సీసా 2-0-0.

గంధర్వకస్తూరిమాత్రలు

చంటిపిల్లల జలుబు, దగ్గు, పడిశెము, అజీర్తి, [illegible], ఆకలి లేకపోవుట, అన్నహితవు లేకుండుట, పాలు త్రాగకుండుట, కడుపు ఉబ్బరము, కడుపునొప్పి, దోషలు, జ్వరము, ఆయాసము అతిశీఘ్రముగా తగ్గించును. బాలింతలకున్నూ మిక్కిలి మేలుచేయును. సీసా 0-8-0

ధాతురంజని

సుభోగసమయమున శీఘ్రస్ఖలనము కాకుండునట్లు చేయుటకు ఇది తయారు చేయబడినది. దీనిని సేవించినచో పురుషుల [illegible] స్త్రీలకు ప్రీతియొసగకలుగును. ఇది స్త్రీవశ్యము చేయు ఆరోగ్యకౌషధము. వీర్యస్తంభనము కోరు పురుషులు రాత్రి భోజనానంతరము సేవింపవలెను. ఒక్క గంటలో చెప్పినంత పని చేయును. 16 మాత్రలు 1-0-0

అయస్కాంతభస్మము

ఉబ్బు (నంజు) పాండువు, క్షయ, శ్వాసకాసము, తిమ్మిరలు తగ్గించును. రక్తశుద్ధి చేయుటలో చాలశక్తి కలది. బలము, కాంతి, వర్చస్సు, నరములకు బలి కలిగించును. తులము 3-0-0

సూచన: రోగవివరాలు తెలుపువారికి ఔషధములు నిర్ణయించి పంపెదము.

గంధర్వఫార్మసీ—ఇన్నీసుపేట, రాజమండ్రి

రాజమహేంద్రవరము: శ్రీ అడ్డేపల్లి లక్ష్మణస్వామి[illegible]గారి సరస్వతీ మహా ముద్రాక్షరశాల[illegible]

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. [illegible]